విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

ANNIVERSARY CELEBRATIONS 7th ANNIVERSARY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 218 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 29 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-

DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

DOWNLOAD

www.viswamvoice.com/download

రెండవ దశ లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ప్రారంభమైన నామినేషన్ల పర్వం..
- ఏప్రిల్ 4న ముగింపు
- ఏప్రిల్ 5న నామినేషన్ పత్రాల పరిశీలన
- 12 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలోని
- 88 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్

న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : లోక్‌సభ ఎన్నికలు 2024లో భాగంగా రెండవ దశ పోలింగ్‌కు నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 26న జరగనున్న ఓటింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్రపతి తరపున కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. దీంతో నేటి నుంచి రెండో దశ నామినేషన్ల పర్వం మొదలైంది. ఈ దశ పోలింగ్‌కు నామినేషన్ పత్రాల దాఖలుకు ఏప్రిల్ 4 చివరి తేదీగా ఉంది. జమ్మూ కశ్మీర్ మినహా మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ 5న నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఏప్రిల్ 6న జమ్మూ కశ్మీర్‌లో పరిశీలన జరగనుందని నోటిఫికేషన్‌లో ఎన్నికల సంఘం పేర్కొంది. రెండవ విడతలో దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలోని మొత్తం 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మొదటి దశలో భాగంగా మార్చి 20న నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ 'ఔటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గం'లోని కొంత భాగంలో రెండో దశలో కూడా పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గం పరిధిలోని 15 అసెంబ్లీ స్థానల్లో ఏప్రిల్ 19న మొదటి దశలో పోలింగ్ జరగనుండగా.. మిగతా 13 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది.

ఏయే రాష్ట్రాల్లో ఎన్ని స్థానాలకు?

కేరళలో 20 స్థానాలు, కర్ణాటక-14, రాజస్థాన్-13, మహారాష్ట్ర-8, ఉత్తరప్రదేశ్-08, మధ్యప్రదేశ్-7, అసోం - 5, బీహార్-5,
ఛత్తీస్‌గఢ్- 3, పశ్చిమ బెంగాల్-3, మణిపూర్-1, త్రిపుర-1, జమ్మూ కాశ్మీర్-1 నియోజవకర్గాల్లో మొదటి దశ పోలింగ్ జరగనుంది.

తప్పులుంటే చెప్పండి.. సరిదిద్దుకుంటాం..

- చంద్రబాబుకు వెన్నుపోటు కొత్త కాదు
- ఆయనను నమ్మితే మోసం తప్పదు
- మనం నట్టేట మునుగుతాం
- 130 సార్లు బటన్ నొక్కా
- మీరు రెండు బటన్ లు నొక్కండి
- మీరే స్టార్ క్యాంపైనర్లు
- ప్రజలతో ముఖాముఖీలో సీఎం జగన్

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : తప్పులుంటే చెప్పండి.. సరిదిద్దుకుంటాం, వెన్నుపోటు చంద్రబాబును మాత్రం నమ్మవద్దు, సొంత మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను వెన్నుపోటు పొడవడం కొత్తేమి కాదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మేమంతా సిద్ధం పేరిట ఆళ్లగడ్డలో బస్సు యాత్రలో ఆయన మాట్లాడుతూ, మరోసారి ప్రజలను వెన్నుపోటు పొడిచేందుకు కల్లబొల్లి పాటలతో చంద్రబాబు ముందుకు వస్తున్నారని ఆయనను నమ్మవద్దన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. వ్యవస్థల్లో లంచాలు, వివక్షకు తావు లేకుండా ప్రజల అజెండానే జెండాగా వైఎస్సార్‌సీపీ ముందుకెళుతోందన్నారు. ఈ జెండా మరో జెండాతో జత కట్టలేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మాకు మద్దతుగా సిద్ధం అని ఈ జెండా తలెత్తుక తిరుగుతోందన్నారు. ప్రజల అజెండాగా రెపరెపలాడుతుందన్నారు.

పేదల కోసం 130 సార్లు బటన్ నొక్కాను

పేద ప్రజల అభివృద్ధి కోసం 130 సార్లు బటన్ నొక్కాను. మే 13వ తేదిన ఫ్యాన్ గుర్తుపై రెండు మార్లు బటన్ నొక్కండి చాలు

వివరాలు 2లో..

రాయలసీమను సైకో రాజ్యంగా జగన్ మార్చేశారు..

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

రాప్తాడు :విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పై టీడీపీ అధినేత చంద్రబాబు మండిపాడ్డారు. రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని,రాయలసీమను జగన్ సైకో రాజ్యంగా మార్చారని విమర్శించారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఈరోజు చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందన్నారు. 90 శాతం హామీలను నెరవేర్చానని జగన్ చెప్పుకుంటున్నారని%శా% తాను అడిగే ఏడు ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలని అన్నారు. ప్రత్యేక హోదా,

వివరాలు 2లో..



గుడివాడ నియోజకవర్గంలో ప్రభుత్వ సహాయం అందలేదు.. ఇళ్ల స్థలాలు రాలేదని ప్రతిపక్షాలు ఒక్కరితో చెప్పించినా ఎన్నికల్లో పోటీ చేయను...

- ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్
- రెండవ రోజుకు చేరుకున్న ఎన్నికల ప్రచారం.....
- గుడివాడ నాలుగవ వార్డులో విస్తృత ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే నాని....
- వీధి వీధినా ఎమ్మెల్యే నానికు అపూర్వ స్వాగతం పలికిన ప్రజానికం....
- కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ సాయాన్ని ప్రతి ఒక్కరికి అందించడాన్ని గర్వంగా భావిస్తున్నాం....

వివరాలు 2లో..

టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్

నంద్యాల విశ్వం వాయిస్ న్యూస్ : టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్ అయ్యారు. సీఎం జగన్ సభ దగ్గర ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టారు.. ఇందులో భాగంగా ఇవాళ ఆయన నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్నారు. నంద్యాలలో వైసీపీ బహిరంగా సభ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో వైసీపీ సభ దగ్గరకు వెళ్లిన అఖిల ప్రియ సాగునీటి విడుదల కోసం సీఎం జగన్ను వినతిపత్రం ఇచ్చేందుకు

వివరాలు 2లో..

రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకుల నియామకం

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను భారత ఎన్నిక సంఘం నియమించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 1987 బ్యాచ్ కి చెందిన రిటైర్డు ఐ.ఏ.ఎస్. అధికారి రామ్ మోహన్ మిశ్రాను స్పెషల్ జనరల్ అబ్జర్వరుగా, 1984 బ్యాచ్ కి చెందిన రిటైర్డు ఐ.పి.ఎస్. అధికారి దీపక్ మిశ్రాను స్పెషల్ పోలీస్ అబ్జర్వరుగా మరియు 1983 బ్యాక్ కి చెందిన రిటైర్డు ఐ.ఆర్.ఎస్. అధికారి నీనా నిగమ్ ను స్పెషల్ ఎక్సపెన్డిచర్ అబ్జర్వరునిగా నియమించినట్లు ఇ.సి.ఐ. నుండి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. ఈ ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు నేడు

వివరాలు 2లో..

కొడంగల్‌లో ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు వేశారు. స్వయంగా ఊరు వెళ్లి కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, మొత్తం 1439 మంది ఓటర్ల కోసం ఉమ్మడి మహబూబ్ నగర్

వివరాలు 2లో..

మేమంతా సిద్ధం

3వ రోజు షెడ్యూల్



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

మేమంతా సిద్ధం బస్సు యాత్ర శుక్రవారం (మార్చి 29) కర్నూలు జిల్లా పెంచికలపాడు లోని రాత్రి బస చేసిన ప్రాంతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉదయం 9 గంటలకు పెంచికలపాడు నుంచి రామచంద్రపురం, కోడుమూరు, హంద్రీ కైరవడి, గోనెగండ్ల మీదుగా రాళ్లదొడ్డి చేరుకుంటారు. రాళ్లదొడ్డికి ముందు భోజన విరామం తీసుకుంటారు. అనంతరం కడిమెట్ల మీదుగా ఎమ్మిగనూరులోని వీవర్స్ కాలనీ సొసైటీ గ్రౌండ్ దగ్గర బహిరంగ సభలో సాయంత్రం 3 గంటలకు పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం అరికెల్, ఆదోని క్రాస్, విరుపాపురం,బెణిగేరి,ఆస్పరి, చిన్నహుల్తి,పత్తికొండ బైపాస్ మీదుగా %ఖ+చీ% ఫంక్షన్ హాల్ కి దగ్గరలో ఏర్పాటు చేయబడిన రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

తప్పులుంటే చెప్పండి.. సరిదిద్దుకుంటాం..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. మరో వంద మందికి ప్రభుత్వం చేసిన మంచిని వివరించి ఓటు వేసేలా చైతన్యం తీసుకురావాలనీ పిలుపునిచ్చారు. రాబోయే 48 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో అబద్ధాలు చెప్పేవాళ్లు, మోసం చేసేవాళ్లు మనకు ప్రత్యర్థులు. పేదల వ్యతిరేకులని ఓడించేందుకు మీరంతా సిద్ధమా.. అని జగన్ పిలుపునివ్వగా..సిద్ధం అని జనం నినాదాలు ఆ ప్రాంతంలో దద్దరిల్లాయి.అబద్ధాలు, మోసాలు, కుట్రల కూటమిపై గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ప్రజలకు మంచి చేయని చంద్రబాబు బృందాన్ని నమ్మితే నట్టేట ముంచడం ఖాయమన్నారు.

మీరే స్టార్ క్యాంపెయినర్లు

ప్రభుత్వ ప్రయోజనాలు అందుకున్న ప్రతి కుటుంబం స్టార్ క్యాంపెయినర్‌గా బయటికి రావాలి. వారంతా మరో వంద మందికి చెప్పి మీ బిడ్డకు తోడుగా నిలవాలి. 2024 ఎన్నికల్లో 'మన కోసం మనం ప్రతి ఒక్కరూ రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలి. అలా నొక్కితేనే చంద్రముఖి బెడద ఉండదన్నారు. పొరపాటు జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. చంద్రబాబుకు ఓటు వేయడమంటే మన పథకాలు మనమే రద్దు చేసుకోవడమే అన్నారు. ఆయన్ను నమ్మడం అంటే మోసం, అబద్ధం, వెన్నుపోటుకు గురికాక తప్పదని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

అంబులెన్స్‌కు దారి ఇచ్చిన సీఎం

అంతకుముందు ఆళ్లగడ్డబత్తులూరు సమీపంలో మేమంతా సిద్ధం యాత్ర లో భాగంగా సీఎం జగన్ కోసం బత్తులూరు ప్రజల ఎదురు చూపులు చూస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న అంబులెన్స్ ను చూసి ముఖ్యమంత్రి బస్సు కాన్వాయ్ అంబులెన్స్ కు సైడ్ ఇచ్చి.. తమ మానవత్వాన్ని చాటుకోవడం విశేషం.అనంతరం గోవిందపల్లి మీదుగా ప్రయాణించి చాబోలు శివారులో భోజన విరామం తీసుకున్నారు

రాయలసీమను సైకో రాజ్యంగా జగన్ మార్చేశారు..

(మొదటిపేజీ తరువాయి)

మద్య నిషేధం, సీపీఎస్ రద్దు, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, కరెంటు ఛార్జీల తగ్గింపు, పోలవరం పూర్తి తదితర హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాయలసీమను తాము హార్టికల్చర్ హబ్‌గా చేశామని%ా% జగన్ వచ్చిన తర్వాత రాజకీయ హత్యలతో సైకో రాజ్యంగా మార్చేశారని దుయ్యబట్టారు. గోదావరి జలాలను రాయలసీమ వరకు తీసుకొచ్చే బాధ్యత తమదని చెప్పారు. రాయలసీమలోని 52 అసెంబ్లీ ఎన్నికల్లో 49 చోట్ల వైసీపీని గెలిపిస్తే%ా% జగన్ ఒరగబెట్టింది ఏముందని ప్రశ్నించారు. అసమర్థుడు, అవినీతిపరుడైన జగన్‌ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమయిందని చంద్రబాబు అన్నారు. అక్రమ కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని చెప్పారు. ఎన్నికలకు ముందు ఆత్మబంధువులా ముద్దులు పెట్టి, తలలు నిమిరి ఆస్కార్ లెవెల్లో నటించాడని%ా% అధికారంలోకి వచ్చాక అసలైన రూపాన్ని చూపించాడని విమర్శించారు.

టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నించారు. ఆమెతో పాటు టీడీపీ శ్రేణులు సైతం భారీగా తరలివెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అఖిలప్రియను, టీడీపీ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అఖిలప్రియను పోలీసులు అదులోకి తీసుకోవడంతో కాసేపు అక్కడి ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. వినతిపత్రం ఇచ్చేందు వస్తే అరెస్ట్ చేయడమేంటని తెలుగు తమ్ముళ్లు పోలీసుల తీరుపై ఫైర్ అవుతున్నారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ.. అపాయిట్మెంట్ కోసం ప్రయత్నిస్తే సీఎంవో స్పందించలేదని తెలిపారు. అందుకే నేరుగా సీఎంను కలిసి వినతి పత్రం ఇద్దామని వచ్చానన్నారు. వినతిపత్రం ఇస్తే శాంతిభద్రతల సమస్య ఎలా అవుతోందని ప్రశ్నించారు..

కొడంగల్‌లో ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యాప్తంగా 10 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు 89 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియనుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ బరిలో ఉన్నారు.

ఇదంతా పెద్ద కుట్ర- ఆధారాల్లేకుండా అరెస్టు చేశారు

బిజెపి స్క్రిప్టు ప్రకారమే మాగుంట నా పేరు ఇరికించారు

ఆరు వాంగ్మూలాల్లో ఎక్కడా నాకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా లేదు

అప్రూవర్‌గా మారాకనే ప్రస్తావన

ఆ వెంటనే రాఘవకు బెయిలు

తండ్రీ కొడుకులిద్దరూ ఇప్పుడు బిజెపి కూటమిలోని తెలుగుదేశంలో చేరారు

ఢిల్లీ కోర్టులో అరవింద కేజ్రీవాల్ ప్రకటన

న్యూఢిల్లీ బ్యూరో : నన్ను , నా పార్టీని నాశనం చేయడమే లక్ష్యంగా బిజెపి కుట్ర పన్నిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. బిజెపి రచించిన స్క్రిప్టు ప్రకారమే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) యాక్ట్ చేస్తోందన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లిక్కర్ వ్యాపారి మాగుంట కుటుంబం చేత ఇడి ఎలా తప్పుడు వాంగ్మూలం ఇప్పించిందీ ఆయన వివరించారు. గురువారం నాడు ఇడి ఢిల్లీ కోర్టులో కేజ్రీవాల్ స్వయంగా తన వాదనను వినిపించేందుకు అనుమతి కోరగా, న్యాయమూర్తి అందుకు అనుమతించారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హిందీలో తన వాదనను వినిపిస్తూ మద్యం పాలసీ వ్యవహారంలో ఎప్పుడైతే ఇడి జోక్యం చేసుకుందో అప్పుడే అసలైన స్కాము మొదలైందన్నారు. ఇడి ప్రస్తుతం రెండు లక్ష్యాలు పెట్టుకొందని, అందులో ఒకటి ఆప్ పార్టీని నాశనం చేయడం, మరొకటి డబ్బుల దందాను సాగించడం అని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా తనను ఇరికించడమే ఇడి ఏకైక లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇడి కస్టడీని తాను వ్యతిరేకించడం లేదు. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు కస్టడీ లోకి తీసుకోమనండి. రెండేళ్ల క్రితం నుంచి ఈ కేసు నడుస్తోంది. 2022 ఆగస్టులో సిబిఐ కేసు నమోదైంది. అప్పుడు ఇసిఐఆర్ ఫైల్ చేశారు. దాదాపు 25,000 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారి, రాజకీయ నాయకుడు మాగుంట శ్రీనివాసులు, రాఘవ గురించి కేజ్రీవాల్ ప్రస్తావించారు. వారు గత నెలలోనే బిజెపి మిత్రపక్షమైన టిడిపిలో చేరి ఆ కూటమి తరపున బిజీగా ప్రచారం చేస్తున్నారు. వీరిలో ఒకరు అప్రూవర్‌గా మారిన తరువాత ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారంగా చేసుకుని తనను ఈ కేసులో ఇరికించారని కేజ్రీవాల్ అన్నారు. మాగుంట రాఘవను అరెస్టు చేయడంతో శ్రీనివాసులు రెడ్డి ఒక్కసారిగా బాణీ మార్చారని అన్నారు. శ్రీనివాసులు రెడ్డి ఇడికి ఏడు సార్లు వాంగ్మూలాలిచ్చారని వాటిలో ఆరింటిలో తనకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా లేదని, అప్రూవర్‌గా మారిన తరువాత ఇచ్చిన ఒకే ఒక వాంగ్మూలంలో తన గురించి ప్రస్తావించారని, ఆ వెనువెంటనే రాఘవకు బెయిలు లభించిందని కేజ్రీవాల్ కోర్టుకు వివరించారు. మాగుంట సౌత్ గ్రూపునకు చెందిన నెల్లూరు, చెన్నై, ఢిల్లీ కార్యాలయాలపై దాడులు చేసిన ఇడి వారిని నిందితులుగా పేర్కొనకపోవడం, అప్రూవర్‌గా మారిన తరువాత క్షమాభిక్ష ఇవ్వడం, సిబిఐ దాఖలు చేసిన ఒక కేసులో మందుస్తు బెయిలు మంజూరు చేశారని అన్నారు. మాగుంట శ్రీనివాసులు ఇచ్చిన చివరి స్టేట్‌మెంట్ ఆధారంగా ఇడి తనను అరెస్టు చేసిందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసేందుకు ఈ వాంగ్మూలాలు సరిపోతాయా అని ఆయన ప్రశ్నించారు. అవినీతి జరిగిందంటున్నారు. ఆ అవినీతి డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఇడి చెప్పాలన్నారు. ఈ వ్యాఖ్యలపై జోక్యం చేసుకొన్న న్యాయమూర్తి%ా% ఈ అంశాలను లిఖితపూర్వకంగా ఇవ్వగలరా? రికార్డులోకి తీసుకుంటామని అన్నారు.

ఏం లేదు..ఏం లేదు : మాగుంట

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం నాడు కోర్టులో తనపై చేసిన ఆరోపణలపై స్పందించాలని ప్రజాశక్తి కోరగా, ఏం లేదు..ఏం లేదు అని మాగుంట శ్రీనివాసులు దాటేశారు. శ్రీనివాసులు రెడ్డి 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత వైసిపి తరపున 2019లో ఎంపిగా పోటీ చేసి గెలుపొందారు. అయిదు సంవత్సరాల పాటు ఆ పార్టీ ఎంపిగా ఉండి గత నెలలో టిడిపిలోకి ఫిరాయించారు.

శరత్ చంద్రారెడ్డి బిజెపికి రూ.55 కోట్లు విరాళం

ఇడి ఫైల్‌లో ఉన్న లక్ష పేజీలు తమకు అనుకూలంగా ఉన్నా రికార్డుల్లోకి తీసుకురాలేదని కేజ్రీవాల్ కోర్టుకు నివేదించారు. ఇడి ఆరోపిస్తున్నట్లు ఎక్కడా రూ.100 కోట్లు వాస్తవంగా లేవన్నారు. ఇడి విచారణ తరువాత అసలు మద్యం కుంభకోణం ప్రారంభమైందని అన్నారు. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న శరత్ చంద్రారెడ్డి బిజెపికి రూ.55 కోట్లు విరాళం ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఈ దందా సాగుతున్నట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. మనీ ట్రయల్ జరిగిందన్నారు. అరెస్ట్ తర్వాతే శరత్‌చంద్రారెడ్డి బిజెపికి రూ.50 కోట్లు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. కేజ్రీవాల్ ఆరోపణలను ప్రభుత్వ తరపు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు ఖండించారు. గోవా ఎన్నికల్లో వినియోగించిన లంచం మొత్తాలను ఆప్ స్వీకరించిందని ఆరోపించారు. ఆ డబ్బు సౌత్ గ్రూప్ నుంచి హవాలా రూపంలో వచ్చాయని చెప్పడానికి ఇడి దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. లిక్కర్ స్కాంకు బిజెపికి వచ్చిన డబ్బులకు సంబంధం లేదన్నారు. మద్యం విధానాన్ని రూపొందించే హక్కు ఢిల్లీ ప్రభుత్వానికి తప్ప మరెవరికీ లేదన్నారు. సిఎం అయినంత మాత్రాన అరెస్ట్ చెయ్యకూడదని లేదని కోర్టుకు వివరించారు. సిఎంకు భిన్నమైన ప్రమాణాలు లేవని, సామాన్యుల లాగానే సిఎంను అరెస్ట్ చేసే అధికారం ఉందన్నారు.

ఈ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ తరపు న్యాయవాది రమేశ్ గుప్తా స్పందిస్తూ.. ఎలక్టోరల్ బాండ్స్‌తో ఈ కేసుతో సంబంధం లేకపోతే, దీనిపై కూడా విచారణ జరిపేలా కోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా తీర్పు రిజర్వ్ చేశారు. సాయంత్రం 4 గంటల తరువాత ఇచ్చిన ఉత్తర్వుల్లో కేజ్రీవాల్‌కు ఏప్రిల్ ఒకటి వరకు ఇడి కస్టడీకి ఇస్తున్నట్లు వెల్లడించారు.

ఇళ్ల స్థలాలు రాలేదని ప్రతిపక్షాలు ఒక్కరితో చెప్పించినా

ఎన్నికల్లో పోటీ చేయను...

(మొదటిపేజీ తరువాయి)

గుడివాడ28:గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం రెండవ రోజుకి చేరుకున్నాయి. పట్టణంలోని నాలుగో వార్డులో ఎమ్మెల్యే నాని తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికు నాలుగో వార్డు శ్రీరాంపురంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు గజ మాలలతో ఘనస్వాగతం పలికారు. శ్రీకృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని, వైసిపి నాయకులు రావులకొల్లు సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద నుండి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలకు అభివాదం చేస్తూ పాదయాత్రగా ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలికారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నానీకు వివిధ రూపాల్లో ప్రజానీకం తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నానిను తమ ఇళ్లలోకి ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్నారు. పర్యటనలో భాగంగా మార్కెట్ సెంటర్ వద్ద చిరు వ్యాపారులు ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తమ సమస్యలు తీసుకురాగా, ఎన్నికల అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వార్డులో శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం, శ్రీకృష్ణ స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అబివాదాలు చేస్తున్న చిన్నారులతో ఎమ్మెల్యే కొడాలి నాని ముచ్చటించారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ. టిడ్కో లబ్ధిదారులు అభద్రతతో ఉండాల్సిన అవసరం లేదని,లబ్ధిదారులేవరు లోన్ కట్టాల్సిన అవసరం లేద..... మీ ఇంటి జోలికి ఎవరూ రారని ఎమ్మెల్యే కొడాలి నాని స్పష్టం చేశారు.20 సంవత్సరాల పేదల ఇళ్ల స్థలాల అప్పును రూపాయి కట్టించుకొని రద్దు చేసిన చరిత్ర సీఎం జగన్ దని,14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రుణం రద్దుచేసి.... పేదలకు పట్టా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్ చేశారు.2004నుండి2019 వరకు జరిగిన ఎన్నికల ప్రచారంలో మాకు ఇల్లు స్థలాలు లేవని..... మాకు పెన్షన్లు రావడంలేదని వృద్ధులు, వితంతువులు అడుగుతూ ఉండేవారని ఎమ్మెల్యే నాని అన్నారు. తాము పర్యటించిన మూడు వార్డుల్లో ఎక్కడ ఇళ్లస్థలాలు లేవని, పెన్షన్లు రావడంలేదని అడిగే వాళ్ళు ఒక్కరు కూడా లేరని ఆయన చెప్పారు.సీఎం జగన్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అర్హత ఉండి తమకు అందలేదు అని అడిగే వారు ఒక్కరు కూడా లేరని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీలు పెయ్యల ఆదాం,గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బొట్టు నాగలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు దోక్కు రాంబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, ట్రేడ్ యూనియన్ నాయకులు తులిమిల్లి యషయ్య పార్టీనాయకులు రావులకొల్లు మల్లేశ్వరరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యం, రావులకొల్లు హైమావతి, వెంపల అప్పారావు, వెంపటి సైమన్, షేక్ సయ్యద్,జోగా సూర్యప్రకాష్ రావు, నైననవరపు శేషుబాబు, చుండూరి శేఖర్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, అగస్త్యరాజు కృష్ణమోహన్, రమణ కుమార్, కృష్ణ కిషోర్ , వీరిశెట్టి నరసింహారావు, తోట శివాజీ,జోగా సూర్యప్రకాష్ రావు, జ్యోతుల శ్రీను,జ్యోతుల సత్యవేణి,చుక్కా నాగలక్ష్మి,దారం నరసింహారావు, మోంద్రు వెంకటేశ్వరరావు, లోయ వరాలు, మాదాసు వెంకటలక్ష్మి,లోయ రాజేష్, మందాడి శ్రీను, నల్లమోతు జగదీష్, స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు మహేష్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు మహేష్, కలపాల కిరణ్,గానుగుల ఆనందమురళి, అడపా పండు, చందరాల హరి రాంబాబు, తోట రాజేష్, గుదే రవి, పూడి సుధాకర్, మూడేడ్ల రామారావు,ఆర్కె, తోట సాయి, జ్యోతుల మణికంఠ,జూనియర్ జమదగ్ని,బొండాల శ్రీను, అసిలేటి అర్జునరావు, గంటా శ్రీను, ఘంటా సురేష్,అవుల నరేంద్ర, అల్లం రామ్మోహన్రావు, అడబాల అప్పారావు,దుడ్డు చిన్నా,గొల్ల సోమేశ్వరరావు, జహ్రుద్దిన్, ఖాదర్ బేగ్, సత్తిరెడ్డి, గంటా చంద్రశేఖర్,రజాక్ భాష,పెద్ది రమణ,పిడుగు శ్రీను, చౌటపల్లి కళ్యాణ్, వినోద్, మామిళ్ల ఎలీషా,పుల్లేటికుర్తి కృష్ణ,తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి,తులిమిల్లి యషయ్య వంగపండు బ్రహ్మాజీ, తోటా నాగరాజు, కందుల నాగరాజు, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి బెనర్జీ, సర్దార్ బెగ్, రవి స్వీట్స్ మోహన్, ఎండి యాకూబ్,అబ్దుల్ రహీం, ఎండి సాలెహ్,కొండపల్లి శ్రీనివాసరెడ్డి, క్రేన్ బాబి,కంచర్ల జగన్,బలుసు జితేంద్ర, దేవరపల్లి కోటి, లోయ కన్నా, పసలాది శేఖర్,మచ్చా పద్మ,పెద్ద అవు,4వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు మూడేడ్ల ఉమా, చుండి బాబి, వెంకటనారాయణ రెడ్డి, ద్రోణాదుల రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కొచ్చర్ల అనిల్, పొదిలి వెంకటేశ్వరరావు, కొచ్చర్ల రాధాకృష్ణ, చుండి దార్జిలింగ్, దుర్గారావు, కొఠారి జైన్,బాల, క్యాటరింగ్ బాలు,ఏల్చూరి సుబ్బారావు,రావులకొళ్లు శ్రీనివాస రావు,ఏడుకొండలు,నున్న గణేష్ బాబు, దొండపాటి కృష్ణా రావు,కల్వగుంట శ్రీనివాస రావు, పరుశురాం, సురేష్,సెగ దుర్గారావు,హర నాథ్, నైనాల వెంకట్రావ్, నగిరెడ్డి దుర్గారావు,గుంటుపల్లి ప్రభాకర్, సబ్బాని రంగారావు, ముడెడ్ల శ్రీను,గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

ఈ నెల 30 నుంచి పవన్ కల్యాణ్ 'వారాహి విజయభేరి'...

చేబ్రోలులో తొలి బహిరంగ సభ

పవన్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారు

మూడు విడతల్లో ఎన్నికల ప్రచారం

పవన్ ప్రచారానికి 'వారాహి విజయభేరి'గా నామకరణం

జనసేనాని పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 30 నుంచి ఆయన ఎన్నికల ప్రచార బరిలోకి దిగనున్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి 'వారాహి విజయభేరి' అని నామకరణం చేశారు. తాను అసెంబ్లీకి పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచే పవన్ తన వారాహి విజయభేరి ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టనున్నారు. తొలి సభ ఈ నెల 30న చేబ్రోలు రామాలయం సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానుంది. కాగా, పవన్ ప్రచార కార్యక్రమాల్లో భద్రతా వ్యవహారాల సమన్వయకర్తలుగా అందె నరేన్, మిథిల్ జైన్ లను నియమించారు. వీరి నియామకానికి పవన్ ఆమోద ముద్ర వేశారు. జనసేన ఈ ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో, మూడు విడతల్లో పవన్ ఎన్నికల ప్రచారం కొనసాగనుంది. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్ ఎన్నికల ప్రచార బరిలో కత్తులు దూస్తుండగా, ఇక పవన్, నారా లోకేశ్ ఎంట్రీ ఇవ్వడమే మిగిలుంది. చంద్రబాబు ప్రజాగళం యాత్ర పేరిట ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుండగా, సీఎం జగన్ మేమంతా సిద్ధం పేరిట సభలకు హాజరవుతున్నారు.

రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకుల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

భారత ఎన్నికల సంఘం కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరవుతున్నారన్నారు. ఈ ముగ్గురు రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు వచ్చే వారం నుండి రాష్ట్రంలో పర్యటిస్తారని మరియు ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇ.సి. మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పర్చే అంశం, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, సమస్యాత్మకమైన ప్రాంతాలతో పాటు ఓటర్లను ఆకర్షించే, ప్రేరేపించే తాయిలాల నియంత్రణపై కూడా వీరు ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, లా ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలతో ఎన్నికల సంఘం నిర్వహించే సమావేశాల్లో వీరు పాల్గొని, వారి విలువైన అనుభవాలను, సూచలను, సలహాలను ఇస్తారని ఆయన తెలిపారు.

భవిష్యత్ తరాల కోసం తెదేపాకు ఓటు వేయాలి : భువనేశ్వరి

గుడివాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

వినాశక వైకాపా ప్రభుత్వం.. రాజధాని అమరావతి, అన్నా క్యాంటీన్లు సహా ప్రజల కోసం చంద్రబాబు తీసుకొచ్చిన ప్రతి ఒక్కటీ విధ్వంసం చేసిందని నారా భువనేశ్వరి మండిపడ్డారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిజం గెలవాలి యాత్రలో పాల్గొన్న ఆమెకు ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. చంద్రబాబు అరెస్టుతో మోటూరు గ్రామంలో మృతి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు, అడుసుమిల్లి శశికళ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాల బాగు కోసం ప్రతి ఒక్కరూ తమ తోటి వారితో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయించాలని పిలుపునిచ్చారు. తన తండ్రి ఎన్టీఆర్‌ను గెలిపించి సీఎంను చేసింది.. గుడివాడ ప్రజలేనని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రజాసేవ కోసం తపించినట్లే.. చంద్రబాబు తపిస్తారని తెలిపారు. ఎన్టీఆర్ పేరుతో చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా 360 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఏడున్నర కోట్ల మంది ఆకలి తీర్చారని చెప్పారు. ఆ తర్వాత నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో బెజవాడ రామారావు, నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో వెనిగళ్ల పూర్ణచంద్రరావు కుటుంబాలను పరామర్శించారు.

మే 31 వరకు వేసవి సెలవులు.. ప్రకటించిన ఇంటర్ బోర్డు

హైదరాబాద్ విశ్వం వాయిస్ న్యూస్ :

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు సెలవులు ప్రకటించింది. మార్చి 30వ తేదీ ఇంటర్ కాలేజీలకు ఈ విద్యాసంవత్సరానికి చివరి పనిదినంగా ప్రకటించింది. ఈనెల 30 నుంచి మే 31 వరకు ఇంటర్ కళాశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నట్టు బోర్డు తెలిపింది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల

ఎడిటర్ వాయిస్

అరచేతిలోనే బూచాడు

బడిపంతులు సినిమాలో టీవీలో బూచాడున్నాడనే పాట కాదు, ఇక్కడ అరచేతిలోని సెల్ఫోన్లల్లోనే 'పెగాసస్' బూచాళ్లే కాదు, స్థానిక బూచాళ్లూ నిండిపోయారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మోడీ 2001లో గుజరాత్ సీఎం అయిన తర్వాత ప్రారంభమైన 'డీప్స్టేట్' నమూనా నేడు దేశమంతా యధేచ్ఛగా విస్తరించింది.

ఇప్పుడు మన రాష్ట్రంలో అదే హాట్టాపిక్. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? అన్నట్టు పైకివన్ని తిట్లు, శాపనార్థాలు పెట్టుకున్నా మోడీ దారిలోనే గులాబీబాస్ వెళ్తారనేందుకు నిదర్శనం నేడు చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ లొల్లి.

కేంద్రంలోనీ మోడీ సర్కారు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూనే ఉంది. తన వికృత చేష్టలను కొనసాగిస్తున్నది. రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కారు తమ అధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి పాలన అడ్డంగా నడిపిందని చెప్పడానికి ఫోన్ ట్యాపింగే సాక్ష్యం. ఒకవైపు ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పి మోడీ, ఫోన్ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయని చెప్పడానికి ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. రాజ్యంలో పరిపాలనను సక్రమంగా అందించడానికి, శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు, సైన్యం తదితర రాజ్యాంగ వ్యవస్థలు కావాల్సి రావచ్చు. అయితే వీటిని స్వార్థ రాజకీయాల కోసం దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య భారతంలో పరిపాటైంది. సాధారణంగా శాంతిభద్రతల కోసం, తమ పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవడం, ప్రజలు ఏమీ కోరుకుంటున్నారో అంచనా వేయడం కోసం ఇంటెలిజెన్స్ వ్యవస్థ(నిఘా)ను వాడుకుంటారు. ఆ సంగతి వదిలేసి ప్రతిపక్షాలు, హక్కుల సంస్థల ప్రతినిధులు, మేధావులు, జర్నలిస్టులను టార్గెట్ చేస్తున్నాయి. జైల్లో పెట్టి పైశాచికానందాన్ని పొందుతున్నాయి. దేశాన్ని సరైన దిశగా నడిపించే చేతగాక తప్పుడు విధానాలు, అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయి. అందుకే ప్రజల్లో నుంచి నిరసన, ఆందోళన గొంతుకలు ఉవ్వెత్తున లేస్తున్నాయి.

నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రులపైకి ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పింది. ఇతర బీజేపీయేతర రాష్ట్రాల్లో అడ్డంపెట్టుకుని ఇబ్బందుల పాల్జేసేందుకు నిరంతరం మోడీ సర్కారు ప్రయత్నిస్తూనే ఉంది. తెలంగాణ అందుకు మినహాయింపు కాదు. గత పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడిలో ఫోన్ ట్యాపింగ్ జోరుగానే సాగింది. ప్రణీత్రావు అరెస్ట్, రక్షకులే భక్షకుల వుతున్న వైనాన్ని తేల్చిచెప్పింది. సామాన్య ప్రజల ఆదేదన, ఆక్రందన వినేవారేరి!? ఏ తప్పుచేయకున్నా వికలాంగు డైన ప్రొఫెసర్ సాయిబాబాను ఏండ్ల తరబడి జైల్లో వేసిన ఘనత మోడీ సర్కారుదే కదా. ఇప్పటి ప్రధాని, అప్పటి గుజరాత్ సీఎం అయిన నరేంద్ర మోడీ తన ముఖ్యకార్యదర్శి పీకే మిశ్రా సహకారంతో ఫోన్ట్యాపింగ్ను చట్టబద్ధం చేసే వికృత ప్రక్రియకు 2003లోనే శ్రీకారం చుట్టారు. ఆ బిల్లును అప్పటి ప్రధాని వాజ్పెయి నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, మళ్లీ గుజరాత్ అసెంబ్లీకి తిప్పిపంపారు. 2008లో ప్రతిభాపాటిల్, 2015లో ప్రణబ్ముఖర్జీలూ వెనక్కికొట్టారు. చివరకు 2019లో రాంనాథ్ కోవింద్ చేత ఆమోదముద్ర వేయించుకుని పబ్బం గడుపుకునే పనిలో ఉన్నారు. ప్రతిపక్షనేతలు శంకర్సింగ్ వాఘేలా, హరేన్పాండ్యా లాంటి నేతల ఫోన్లు ట్యాప్ చేయడానికి ఆ బిల్లులను తెచ్చినట్టు రుజువైంది.

బీఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి సీఎం రేవంత్రెడ్డితోపాటు సెలెబ్రెటీలు, వ్యాపారులు, జర్నలిస్టుల తదితర ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయడం సహించరానిది. సీఎం ఇంటికి 300 మీటర్ల దూరంలో నిఘా డెన్ను నడపడం కూడా దుర్మార్గం.

వ్యక్తిత్వాలను మంటగలిపి, కుటుంబాలను రోడ్డుకిడ్చే పనులుచేసే రాజకీయ నేతలు, పోలీసు అధికారులను న్యాయస్థానాల బోనులో నిలబెట్టాల్సిందే. అక్రమార్కుల సొమ్ముతో హవాలా రాజ్యాలను నడిపే హక్కు అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి లేదు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. బీఆర్ఎస్ సర్కారుకు మోడీ ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిందా? లేక లోపాయకారి ఒప్పందం మేరకు ఇద్దరూ కలిసే చేశారా? అలా కాకపోతే ఇజ్రాయిల్ నుంచి ఆధునిక పరికరాలను ప్రభాకర్రావు అండ్ కంపెనీ ఎలా తెచ్చారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యక్తిగత స్వేచ్ఛ అనేది రాజ్యాంగం సాకారం చేసిన ప్రాథమిక హక్కు. ఆ హక్కుకు భంగం కలిగితే, నేరుగా తమ మెట్లు ఎక్కొచ్చంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అందరి మదిలో ఉండాలి. ఫోన్ట్యాపింగ్కు బాధ్యులైన ఎస్ఐబీ మాజీ చీఫ్తో సహా నిందితులందరినీ కోర్టుకిడ్చి చట్టప్రకారం శిక్షించాల్సిందే.

ఎడిటర్ : కె. సునీల్కుమార్

హెల్త్ వాయిస్

పెరిగిపోతున్న చికెన్ పాక్స్.. ఈ జాగ్రత్తలు ఖచ్చితంగా తీసుకోవాల్సిందే!

వేసవి కాలం మొదలైదంటే.. చాలా రకాల అనారోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. వాటిల్లో చికెన్ ఫాక్స్.. దీన్నే అమ్మవారు అని కూడా పిలుస్తారు. ఒళ్లంతా ఎర్రని దద్దుర్లు వచ్చి.. నీరసంగా ఉంటుంది. ఎక్కువగా ఇది పిల్లల్లో కనిపిస్తుంది. ఇప్పటికే ఈ చికెన్ పాక్స్ కారణంగా కేరళలో తొమ్మది మంది మరణించినట్టు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ చికెన్ పాక్స్ అనేది వరిసెల్లా జోస్టర్ వైరస్ ద్వారా వ్యాపిస్తుందని పరిశోధికలు తెలిపారు. ఈ వైరస్ అనేది వేడి వాతావరణంలోనే ఎక్కువగా వ్యాపిస్తుంది. చికెన్ పాక్స్ అనేది అంటు వ్యాధి. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి ఈజీగా సోకుతుంది. గాలి ద్వారా ఎక్కువగా ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఈ వైరస్ సోకిన వ్యక్తుల్ని.. సపరేటుగా ఉంచాలి.

చికెన్ పాక్స్ లక్షణాలు:

ఈ వైరస్ సోకితే.. చాలా నీరసంగా అలసటగా ఉంటారు. ఒళ్లంతా నొప్పులగా ఉంటాయి. ఒక్కొక్కరికి జ్వరం కూడా వస్తుంది. ఆకలి కూడా ఎక్కువగా అనిపిస్తుంది. చర్మంపై ఎరుపు దద్దుర్లు లేదా బొబ్బలు వస్తాయి. ముందుగా ముఖంపై, నోటిపై వస్తాయి. ఆ తర్వాత ఒళ్లంతా సోకుతాయి.

చికెన్ పాక్స్కు ఎలా చికిత్స తీసుకోవాలి:

గ్రామాల్లో ఇప్పటికీ కొన్ని మూఢ నమ్మకాలు పోలేదు. చికెన్ పాక్స్ని అమ్మవారిగా భావిస్తారు. దీంతో వైద్య చికిత్స అందించరు. చికెన్ పాక్స్ వచ్చిన వ్యక్తిని సపరేటు గదిలో ఉంచాలి. శుభ్రమైన గాలి, వెలుతురు తగిలే విధంగా చూడాలి. పౌష్టికమైన ఆహారం అందించాలి. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు.. నోరు, ముక్కు మూసుకోవాలి. ఇది గాలి ద్వారా ఇతరులకు సోకుతుంది కాబట్టి.. జాగ్రత్తలు తీసుకోవాలి. స్వీయ చికిత్సలు తీసుకోవడం మానేసి.. వైద్యుల సలహాలు పాటించాలి.

వీరికి త్వరగా వచ్చే అవకాశం ఉంది:

చికెన్ పాక్స్ అనేది ఎవరికైనా రావచ్చు. అయితే పెద్దలకు శరీరంలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది కాబ్టటి.. వీరికి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. పిల్లల్లో, గర్భిణీల్లో అమ్మవారు అనేది త్వరగా వస్తుంది. గర్భిణీ స్త్రీలకు చికెన్ పాక్స్ వస్తే.. ప్రమాదం ఎక్కువనే చెప్పొచ్చు. ఎందుకంటే లోపల ఉన్న బిడ్డకు కూడా సోకవచ్చు. కాబట్టి చికెన్ పాక్స్ వచ్చిన వారికి దూరంగా ఉండాలి.

పంటి నొప్పి,పంటి ఇన్ ఫెక్షన్, పిప్పి పన్ను సమస్యలను

తగ్గించే అద్భుతమైన ఆకు

పంటి నొప్పి,పంటి ఇన్ ఫెక్షన్, పిప్పి పన్ను సమస్యలను తగ్గించే అద్భుతమైన ఆకు.. పంటి నొప్పి,పంటి ఇన్ ఫెక్షన్, పిప్పి పన్ను వంటి సమస్యలను తగ్గించుకోవటానికి ఇంటి చిట్కాలు చాలా బాగా సహాయ పడతాయి. ఈ సమస్యలు వచ్చినప్పుడు జామ ఆకు చాలా అద్భుతంగా పనిచేస్తుంది. నాలుగు జామ ఆకులను శుభ్రంగా కడిగి నీటిలో వేసి మరిగించి ఆ నీటిని నోటిలో పోసుకొని పుక్కిలించాలి.

ఈ విధంగా రోజులో రెండు సార్లు చేస్తే చాలా తొందరగా ఉపశమనం కలుగుతుంది. జామ ఆకులలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు, యాంటీ బ్యాక్టీరియాల్ లక్షణాలు ఉండుట వలన చిగుళ్ళ వాపును తగ్గించటమే కాకుండా నోటి ఆరోగ్యం బాగుండేలా చేయటమే కాకుండా నోటి దుర్వాసన కూడా తొలగించటంలో చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. జామ ఆకులు దంతాలను బలంగా,ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. నోటి పూతలను తగ్గించటంలో సమర్ధవంతంగా పనిచేస్తుంది. జామ ఆకులు కూడా చాలా విరివిగానే లభ్యం అవుతాయి. కాబట్టి ఈ చిట్కా ఫాలో అయ్యి పంటికి సంబందించిన అన్ని రకాల సమస్యల నుండి బయట పడవచ్చు.

గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

ఇంట్లో క్రిమి కీటకాల బెడద ఎక్కువ ఉంటే ఇలా చేయండి..

దాని కోసం వాటిని ఇంట్లోకి రాకుండా చేయడానికి, ఇంట్లోంచి పోగొట్టడానికి చాల ప్రయత్నాలు చేస్తారు . కొన్ని సార్లు ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా ఏదో ఒక మూలన బొద్దింకలు, చీమలు, దోమలు లేదా మరేదైనా పురుగులు ఉంటాయి. కానీ ఇవన్నీ ఎన్నో వ్యాధులకు కారణమవుతాయి. నిజానికి ఇవన్నీ పర్యావరణానికి చాలా అవసరం. కానీ ఇండ్లలో ఉంటే లేనిపోని రోగాలు వస్తాయి. ఇల్లు కూడా నీట్ గాఅనిపించదు. అందులోనూ ఈగలు ఎన్నోరోగాలను మోసుకొస్తాయి. అందుకే వీటిని ఇంట్లోకి రానీయకూడదు. అందుకే చాలా మంది ఇంట్లో పురుగులు ఉండకుండా పురుగుల మందు పిచికారి చేస్తుంటారు. దీనివల్ల కీటకాలన్నీ పారిపోతాయి. కానీ మన ఆరోగ్యం మాత్రం దెబ్బతింటుంది. అలాకాకుండా కిచన్ లో లభించే వాటితో సింపుల్ టిప్స్ ను ఫాలో అయితే మీ ఇంట్లోకి ఏ ఒక్క కీటకం కూడా రాదు.

అవి ఏంటో చూదాం . ప్రతి ఒక్కరి వంటింట్లో వెల్లుల్లి ఖచ్చితంగా ఉంటుంది. అయితే దీన్ని ఫుడ్ లోనే కాకుండా కీటకాలను తరిమికొట్టడానికి కూడా వాడుకోవచ్చును . 1 వెల్లుల్లి రెబ్బ, 1 చిన్న ఉల్లిపాయను తీసుకుని తురమండి. లేదా ప్యూర్ గా తయారు చేయండి. ఇప్పుడు దీంట్లో 1 టీస్పూన్ నల్ల మిరియాల పొడి వేసి బాగా కలపండి. తర్వాత దీంట్లో 1 లీటర్ నీళ్లు పోసి కనీసం 2 గంటల పాటు అలాగే ఉంచండి. 2 గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని వడగట్టి స్ప్రే బాటిల్ లో పోయండి. దీంట్లో మీరు కావాలనుకుంటే 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్ ను కూడా కలప వచ్చు . కానీ ఆలివ్ నూనె కొన్ని రకాల కీటకాలపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని పురుగులున్న ప్రదేశంలో స్ప్రే చేయండి. రాత్రిపూట చల్లి ఉదయాన్నే ఇంటిని భాగా శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. అయితే పిల్లలు ఇక్కడ ఆడుకోకుండా చూడాలి. చాలా మటుకు ఈగలు ఫుడ్ దగ్గరే ఎక్కువగా వాలుతుంటాయి. ఇవి వాలకుండా ఉండాలంటే ఒక గాజు గిన్నెలో ఆపిల్ సైడర్ వెనిగర్, 2 టీస్పూన్ల డిష్ వాష్ లిక్విడ్ ను బాగా కలపండి. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ వాసన వస్తుంది. దీంతో కీటకాలు దాని దగ్గరకు వస్తాయి. అయితే డిష్ వాష్ ద్రవం రసాయనం అవి అక్కడే చనిపోతాయి. ఈ పద్ధతి చాలా ఎఫెక్టీవ్ గా పనిచేస్తుంది. అయితే మీరు వీటిని చాలా సులువుగా బయటకు పోగొట్టే మార్గం ఒకటి ఉంది.బోరాక్స్, బేకింగ్ సోడాతో ఇవి ఇంట్లో ఒక్క క్షణం లేకుండా చేయొచ్చు. ఇందుకోసం బోరాక్స్, బేకింగ్ సోడాను బ్రెడ్ ముక్కలతో మిక్స్ చేసి చీమలు, బొద్దింకలు ఎక్కువగా వచ్చే ప్రదేశాలలో ఉంచండి. ఇది మనుషులకు ప్రమాదకరం కాదు. కానీ ఇది బొద్దింకలు చనిపోయేలా చేస్తుంది. కానీ ఇది ఇంట్లో ఉన్న పెంపుడు జంతువులకు చాలా ప్రమాదకరం. అందుకే ఇక్కడికి అవి రాకుండా చూసుకోవాలి. ఎండాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. అయితే వీటిని ఒక సింపుల్ పద్ధతిలో ఇంట్లోకి రాకుండా చేయొచ్చు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా థాయ్ లెమన్ గ్రాస్ ను నీటిని కలిపి 24 గంటలు అలాగే ఉంచాలి. తర్వాత దీన్ని స్ప్రే బాటిల్లో పోసి ఉపయోగించాలి. అయితే మీరు వీటిని ఉపయోగించుకునే ముందు చేతులకు , కాళ్లకు , తగలకుండా జాగ్రత్తగా ఉండాలి . ఇలాంటి చిట్కాలను ఉపయోగించుకొని వీటి బెడద నుంచి దూరంగా ఉండవచ్చును .

బిజినెస్ వాయిస్

అనధికారిక లావాదేవీలపై యూజర్ల ఆందోళన.. స్పందించిన యాక్సిస్ బ్యాంక్

గత రెండు, మూడు రోజులుగా యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వినియోగదారులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. తమ క్రెడిట్ కార్డుల్లో అనధికారిక లావాదేవీలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. తమ ప్రమేయం లేకుండా, ఓటీపీ ఎంటర్ చేయకుండానే ఈ లావాదేవీలు జరుగుతున్నట్లు పేర్కొంటున్నారు. ఇందులో అంతర్జాతీయ లావాదేవీలు సైతం ఉంటున్నాయని సామాజిక మాధ్యమాల్లో స్క్రీన్షాట్లు సహా పోస్టులు పెడుతున్నారు. ఎక్కడో కెనడాలో ఉబర్ ఈట్స్ వద్ద తన కార్డు వినియోగించినట్లు తనకు సందేశం వచ్చిందని సందీప్ శ్రీనివాస్ అనే యూజర్ పేర్కొన్నారు. తన పేరుపై కొత్త కార్డు కూడా జారీ అయ్యిందని, అందులోనూ ఇలాంటి లావాదేవీనే జరిగిందని పోస్ట్ చేశాడు. ఎయిర్ ఫ్రాన్స్ వద్ద తన కార్డు వినియోగించినట్లు ఆదిల్ అనే మరో యూజర్ పేర్కొన్నాడు. ఈతరహా ఫిర్యాదుల నేపథ్యంలో ఇంటర్నేషనల్ లావాదేవీల ఆప్షన్ను టర్న్ ఆఫ్ చేసుకోవాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.



బ్యాంక్ ఏమంది?

సోషల్మీడియాలో యూజర్ల నుంచి వస్తున్న ఫిర్యాదులపై యాక్సిస్ బ్యాంక్ స్పందించింది. ఈమేరకు ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. ''యాక్సిస్ బ్యాంక్ కార్డులు పూర్తి భద్రమైనవి. మా వ్యవస్థల్లో ఎలాంటి ఉల్లంఘనలూ జరగలేదు. కొందరు మర్చంట్స్ నుంచి అనధికారిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించాం. ఆ ఖాతాలను బ్లాక్ చేశాం. యూజర్లు కోల్పోయిన మొత్తాలు స్వల్పమైనవి. తిరిగి రాబట్టదగ్గవి. మా అత్యాధునిక లావాదేవీల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా లావాదేవీలపై మా నియంత్రణ కొనసాగుతుంది. యూజర్లు భయపడాల్సిన అవసరం లేదు'' అని యాక్సిస్ బ్యాంక్ పేర్కొంది. అనధికారిక లావాదేవీలు గుర్తిస్తే తమకు నేరుగా ఫిర్యాదు చేయొచ్చని పేర్కొంది.ఇఇఇ

భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

655 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్

203 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

4 శాతం వరకు పెరిగిన బజాజ్ ఫిన్ సర్వ్

షేరు విలువ

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజు లాభాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయ సానుకూలతలతో పాటు... బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు లాభాల్లో దూసుకుపోయాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 655 పాయింట్లు లాభపడి 73,651కి ఎగబాకింది. నిఫ్టీ 203 పాయింట్లు పుంజుకుని 22,326 వద్ద స్థిరపడింది. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 83.40గా ఉంది.

జీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:

బజాజ్ ఫిన్ సర్వ్ (3.91%), బజాజ్ ఫైనాన్స్ (3.09%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2.53%), మహీంద్రా అండ్ మహీంద్రా (2.26%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (2.21%).

టాప్ లూజర్స్:

యాక్సిస్ బ్యాంక్ (-0.50%), రిలయన్స్ (-0.37%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (-0.26%), టెక్ మహీంద్రా (-0.26%).

వడ్డీ లేకుండా మహిళలకు రూ.5 లక్షల వరకు రుణం!

మహిళలకు ఆర్థిక చేయూతనందిస్తూ, వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నాయి. అందులో కేంద్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థితి మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన పథకం లక్షపతి దీదీ యోజన పథకం.

దీనిని రాజస్థాన్లోని బీజేపీ ప్రభుత్వం 23 డిసెంబర్ 2023లో ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి, తమ కాళ్లపై తాము నిలబడే విధంగా, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక సాయం అందజేస్తారు.అలాగే వారు సొంతంగా వ్యాపారం పెట్టుకోవడానికి వీలు కల్పిస్తుంది.

ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం ఆర్థికంగా వెనుకబడిన మహిళలను ఆదుకోవడం, వారికి వడ్డీ లేకుండా రూ. 5 లక్షల రుణాన్ని అందించడం. అలా చేయడం ద్వారా, ఆర్థికపరమైన సమస్యల నుంచి విముక్తి పొంది, వారు వ్యాపారాలను ప్రారంభించేందుకు, అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకం సపోర్టు ఇస్తుంది. భారతదేశంలోని గ్రామాలలో మూడు కోట్ల లక్షపతి దీదీలను సృష్టించాలని, పేద మహిళలకు ప్రయోజనం చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో అర్హులైన మహిళలకు రుణాలు అందించడం, రుణాలు పంపిణీ చేసేందుకు నెలవారీ శిబిరాలు నిర్వహించడం, ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు.

ఇక మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేయనున్నారు. గ్రామీణ ప్రాంతల్లో నివసించే మహిళలు చిన్న చిన్న గ్రూపులుగా ఏర్పడి నెలకు కొంత ఆదాయం పొదుపు చేస్తారు, వాటితో ఒకరికి ఒకరు రుణాలను ఇచ్చుకుంటారు. వీరినే స్వయం సహాయక బృందాలు అంటారు. అయితే ఈ పథకం స్వయం సహాయక బృందంలో ఉన్న మహిళలకు మాత్రమే వడ్డీ లేకుండా రుణ సదుపాయం అందించనుంది.రుణ పరిమితి రూ. లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఉంటుంది. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అందిస్తోంది.ఇక ఈ పథకం కింద సుమారు 2 కోట్ల నుంచి 3 కోట్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరనున్నట్లు సమాచారం.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 29
మార్చి 2024

04

www.viswam voice.com

ఎన్నికల ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులు

సువిధ యాప్ ద్వారా 24 గంటల్లో మంజూరు

.... జిల్లా కలెక్టర్ డాక్టర్ కృత్రిక శుక్లా

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి అవసరమైన అన్ని అనుమాతులను సువీధ యాప్ ద్వారా 24 గంటల్లో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కృతికాశుక్లా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు.



గురువారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికాశుక్లా.. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఇతర ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సజావుగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలని కలెక్టర్..రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికల షెడ్యూల్, ఓటర్ల జాబితా, ఫారం 6, 7, 8లకు సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిష్కారం, ఈ-ఏపీక్ కార్డులు పంపిణీ, పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, వీవీపాడ్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన, స్టోరేజ్ పాయింట్, కౌంటింగ్ కేంద్రాలు, కంట్రోల్ రూములు, ఎన్నికల ప్రవర్తన నియమావళి వంటి అంశాలపై ఈ సందర్భంగా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఈ సందర్భంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిన మార్గదర్శకాలను, సూచనలను ప్రతి వారం రాజకీయ పార్టీ ప్రతినిధులకు సమావేశాలు నిర్వహించి వివరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మార్చి 22 నాటికి మొత్తం 16,14, 198 మంది ఓటర్లు ఉన్నారన్నారని ఆమె తెలిపారు. సాధారణ ఎన్నికలు 2024 కు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ అనుమతులను సువీధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ యాప్ లో సమోదైన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి 24 గంటల్లో అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆమె వివరించారు. సువీధ యాప్ వినియోగంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్ట అమలకు జిల్లాలో సీ-విజిల్ యాప్, పోలీస్, ప్లేయింగ్ స్క్వాడ్, స్టాటస్టిక్స్ సర్వేలన్స్ ఇతర బృందాలు నిత్యం పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కృతికా శుక్లా కోరారు.

జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులపై నమోదైన కేసులు వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు నివేదిక ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే క్రీటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని ఈ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ నుంచి జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మూడు ప్రత్యేక బృందాలతో నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. చెక్ పోస్ట్ లు వద్ద నిఘా వ్యవస్థను పటిష్టపరిచి మద్యం ఇతర అంశాలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ సతీశ్ కుమార్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా డి.తిప్పేనాయక్, కాకినాడ డీఎస్పీ డా.కె హానుమంతురావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ), గదుల సాయిబాబా (టీడీపీ)బీ కె.గంగాధర్(బీజేపీ), సబ్బారపు అప్పారావు (బీఎస్పీ), ఎన్.వి.వి. సత్యనారాయణ (ఐఎన్సీ), కే.వీరబాబు (సీపీఎం), ఎన్నికల విభాగం అధికారి ఎం.జగన్నాథం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి టిక్కెట్ బిజెపి కేటాయించడంపై

టిడిపి కార్యకర్తల ఆగ్రహ జ్వాలలు

పరిస్థితి చక్కదిద్దేందుకు చంద్రబాబు నల్లమిల్లికి ఫోన్

కార్యకర్తలు ,ప్రజల నిర్ణయమే నా నిర్ణయంబిబి నల్లమిల్లి

బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే టికెట్ మొదటి లిస్టులోనే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ఇచ్చారు కానీ తర్వాత ఆ సీటు బిజెపి పోటీ చేస్తుందని చెప్పారు మొదట నల్లమిల్లికిచ్చి తర్వాత మాట మార్చడంతో మాజీ ఎమ్మెల్యే అనుచరులు పార్టీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో రామవరం గ్రామం లో ఉద్రిత వాతావరణం నెలకొంది, టిడిపి పంపేట్లు పత్రాలు తగలబెట్టారు 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి నల్లమిల్లి కుటుంబం ఎంతో నమ్మకముగా ఉందని పార్టీ కష్ట సమయంలో పార్టీకి మూలారెడ్డి కుటుంబం, కార్యకర్తలు అండగా నిలిచారని ఇటువంటి కుటుంబాన్ని నమ్మించి మోసం చేయడం తగదని మా కార్యకర్తలు నల్లమిల్లి వెంటే ఉంటామని ఆయన నిర్ణయమే మా నిర్ణయమని తెలియజేశారు, కార్యకర్తలు శాంతింపచేయడానికి నల్లమిల్లి ప్రయత్నించారు కానీ వాళ్లు వినకపోవడంతో కార్యకర్తలు, తమ కుటుంబ సభ్యులతో కలిసి ఐదు రోజులు నాలుగు మండలాలలోని గ్రామాలలో పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ చేసి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.రాబోయే ఐదు రోజులు మహేంద్రవాడ, పండలపాక, శహపురం, అనపర్తి గ్రామాలలో నల్లమిల్లి కుటుంబ సమేతంగా పర్యటనకు కార్యాచరణ రూపొందిస్తున్నారు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా పోరాడి ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం అన్నారు,స్వర్గీయ మూలారెడ్డి చేసిన అభివృద్ధిని పనులను ఎవరు మార్చిపోరు అందరికి గుర్తు ఉన్నాయి వాటి మరల గుర్తు చేయడం జరుగుతుంది,రేపటి నుండి నా కుటుంబ సమేతంగా ప్రజలలోకి వెళ్ళిన నాకు జరిగిన అన్యాయం, నా కుటుంబ%శీ% పడిన ఆవేదన,ఈ ఐదు సంవత్సరాలలో నేను పడిన కష్టం, నా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్ళి వారి అభిప్రాయం తీసుకోవడంజరుగుతుందన్నారు పరిస్థితి చక్కబట్టేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నల్లమిల్లితో ఫోన్ లో సంభాషించారు ఇక్కడ పరిస్థితులు అతనికి వివరించి కార్యకర్తలు ప్రజలు నాకు ముఖ్యమని నాకు ప్రజలే అధిష్టానం ప్రజల అభిప్రాయం నా నిర్ణయమని కార్యకర్తలకి అండగా ఉంటానని వాళ్లని కాపాడడానికి కఠిన నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారు

50వ వార్డులో ఆదిరెడ్డి శ్రీనివాస్ గెలిపించాలని అని అనుశ్రీ ప్రచారం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:



స్థానిక 50వ వార్డులో భాస్కర్ నగర్ చిన్న ఆంజనేయస్వామి గుడి వద్ద రాజమహేంద్రవరం సిటీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ తరపున జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల మద్ద తు కోల్పోయారనడానికి తుస్సుమన్న బస్సుయాత్రే నిదర్శనం అన్నారు. గత ఎన్నికల్లో అబద్ధపు హామీలు గుప్పించిన జగన్ కి ఈ ఎన్నికల్లో పరాభవంపాలవుతున్నారన్నారు.కంటైనర్ లో తెచ్చిన డబ్బులు, బహుమతులు పంచినా వైసీపీ ఓటమి ఖాయం అని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసంప్రజలంతా టీడీపీ జనసేన బీజేపీ కూటమి గెలుపు కోరుకుంటున్నారని అంటూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో దూసుకుపోతున్న టిడిపి శ్రేణులు

టిడిపి ప్రభుత్వం వస్తే జరగబోయే లబ్ధిని వివరిస్తున్న నాయకులు

విశ్వం వాయిస్ కనిగిరి/పామూరు మార్చి 28

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్ర ప్రజలకు జరిగే లబ్ధిని ప్రత్యక్షంగా గడపగడపకు వెళ్లి వివరిస్తున్న పామూరు పట్టణ టిడిపి నాయకులు. గురువారం సాయంత్రం పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవస్థానం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో విడుదల చేసి కుటుంబంలోని ప్రతి మహిళకు మేలు జరిగేలా, యువతకు విద్యా ఉద్యోగ అవకాశాలు కలిగేలా మేనిఫెస్టో ఏర్పాటు చేశాడని వారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పందిటి హరీష్, ఆకుపాటి వెంకటేష్, నీరు కట్టు నాయబ్ రసూల్ , ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, మొగుల్లూరు మధు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి గురునాథం, బండ్ల నారాయణ, మద్దిశెట్టి రమాదేవి, జగదాభి రవణమ్మ, షేక్ ఖాజా రహమతుల్లా పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సింగవరం గ్రామంలో జనసేన నాయకులు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర

సీతానగరం విశ్వం వాయిస్ న్యూ స్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం గ్రామంలో జనసేన యువ నాయకులు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర జరిగింది. మొదటిగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. సింగవరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి వారి అవసరతలు తెలుసుకొని వారికి భరోసా ఇస్తూ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బలరామకృష్ణ ను గెలిపించాలని కోరారు. ఒక్క అవకాశం ఇస్తే బత్తుల మీకు సేవ చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని పవన్ కుమార్ అన్నారు. ఈ మహా పాదయాత్రలో కె .విజయశంకర్ మట్ట వెంకటేశ్వరరావు, మండ రాంబాబు, వలవల రాజా, గద్దె సురేష్ ,శశికళ, సంగాన చినపోసియ, పెనుగులు పోసియ్యా ,రాజు, లక్ష్మణ్, దేవి, శుభ, అరుణ, లక్ష్మి,చిడిపి నాగేష్, తదితర టిడిపి జనసేన సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సానుభూతి కోసం మరో నాటకానికి తెర

అనపర్తి ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి

అనపర్తి విశ్వం వాయిస్ న్యూస్

రామకృష్ణారెడ్డి చేయాల్సిన నిరసనలు నారా చంద్రబాబు ఇంటి ముందు లోకేష్ ఇంటి బయట చేయాలి తప్ప ఈ గ్రామాలలో కాదని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తి వై ఎస్ ఆర్ సి పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి సీటు బిజెపికి కేటాయించడం తెలుగుదేశం బిజెపిల అంతర్గత విషయమని, అనపర్తి అసెంబ్లీ స్థానం బిజెపికి కేటాయించడం చంద్రబాబు నాయుడు నిర్ణయమని దీంట్లో వైసిపికి సంబంధం ఏంటని తనకి సీటు రాకపోవడానికి కారణం అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అతని బంధువులే కారణం అని రామకృష్ణారెడ్డి ఆరోపించడం ఆడలేక మధ్యలో ఓడు అనే సామెతను మరిపిస్తుందని, ప్రతి దానికి శాసనసభ్యుడు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ని బాధ్యుడిని చేయడం రామకృష్ణారెడ్డికి తగదని, 20 కోట్లు ఇచ్చి నాకు టిక్కెట్ రాకుండా డాక్టర్ బంధువులు చేశారు అని రామకృష్ణారెడ్డి అనడం విడ్డూరంగా ఉందని అంటే వైసిపి వాళ్లు 20 కోట్లు ఇస్తే అమ్ముడైపోయే స్టేజ్లో లోకేష్ ,చంద్రబాబులు ఉన్నారా అని కృష్ణా రెడ్డి ప్రశ్నించారు, ఆనాడు బిక్కవోలులో లక్ష్మీ గణపతి ఆలయంలో తప్పుడు సత్య ప్రమాణం రామకృష్ణారెడ్డి చేశారని, అంతేకాక ఇటీవల అనపర్తి గ్రామదేవత వీరుళ్ళమ్మ అమ్మవారి సొమ్ము పై కూడా అవహేళన వ్యాఖ్యలు చేశారని దీని ఫలితమే ఈరోజు మీ ఎదురుగానే సైకిల్ ని ధ్వంసం చేసి మీ ఎదురుగానే టిడిపి కరపత్రాలను దగ్ధం చేసే పరిస్థితి వచ్చిందని, వైసిపి నాయకులు చెబితేనే నీకు సీట్ ఇవ్వని పరిస్థితికి నీ తెలుగుదేశం పార్టీ దిగజారిందా అని, మీ నాయకుడు చంద్రబాబు నాయుడు వైసిపి నాయకులు చెబితే వినే పరిస్థితిలోకి దిగజారి పోయాడా అని, బిక్కవోలు వినాయకుని ముందు అసత్య ప్రమాణం చేసిన, వీరుళ్ళమ్మ అమ్మవారి సొమ్ము పై చులకన వ్యాఖ్యలు చేసిన ఫలితమే ఈరోజున మీరు అనుభవిస్తున్నారని ఈ కర్మఫలంతో మునుముందు అనేక చేదు ఫలితాలు అనుభవిస్తారని కృష్ణారెడ్డి అన్నారు ఈ సమావేశంలో వై ఎస్ ఆర్ సి పి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ల వీర రాఘవరెడ్డి, అనపర్తి సర్పంచ్ వారాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి ముఖ్య భూమిక పోషించాలి

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా

అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్

ప్రిసైడింగ్ సహాయ ప్రెస్సైడింగ్ అధికారుల మూడో రోజు శిక్షణా కార్యక్రమం గురువారం స్థానిక గోదావరి భవన్ నందు పురపాలక రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఆర్డబ్ల్యూఎస్ ఆడిట్ జల వనరుల శాఖ మరియు అయినవిల్లి ఆలమూరు గ్రామ వార్డు సచివాల య సహాయకులు తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు తప్పని సరిగా శిక్షణ కార్యక్ర మాలకు హాజరుకావాలని స్పష్టం చేశారు రెండు శిక్షణా తరగతులలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆకలింపు చేసుకుని పూర్తి స్థాయిలో అవగాహనను పెంపొందించు కోవాలని ఆయన స్పష్టం చేశారు ప్రిసైడిం గ్ అధికారులకు ఇచ్చిన హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదివి అందులోని అంశాలను అర్థం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు ఉదయాన్నే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి అధికా రులను కలవాలని రాండమైజేషన్ ద్వారా మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ ఉన్న గ్రామం పోలింగ్ స్టేషన్ నెంబర్ వివరాలు తెలుసుకోవాలన్నారు పోలింగ్ కేంద్రానికి కేటాయించబడిన ఇతర పోలింగ్ సిబ్బంది సూక్ష్మ పరిశీలకులు, వెబ్ బ్లాస్టింగ్ వారిని కలవాలన్నారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో సిబ్బందితో పాటు వెళ్లి పోలింగ్ మెటీరి యల్ పూర్తిస్థాయిలో తీసుకోవాలన్నారు. పోలింగ్ మెటీరియల్ తో పాటు బ్యాలెట్ యూనిట్ కంట్రోల్, యూనిట్ వి వి ప్యాక్ లను తీసుకొని అన్ని రకాల ట్యాగులు స్ట్రిప్ట్ సీల్స్, పేపర్ సీన్లు ,ప్రిసైడింగ్ అధికారి డిక్లరేషన్ ,అధికారి డైరీ, టెండర్, ఓట్ల పోలింగ్ కొరకు బ్యాలెట్ పేపర్లు, ఓటర్ జాబితా మార్కుడు కాపీలు, పారం 7%ఖ%, ఓటర్ స్లిప్పులు, ఇ%శీ%దేలిబుల్ లింకు మొదలైనవి జాగ్రత్తగా స్వీకరించాల న్నారు. సామాగ్రి రికార్డులు సర్టిఫికెట్లు వగైరా వస్తువులు పోలింగ్ కేంద్రానికి చేరినది లేనిది తనిఖీ చేసుకోవాలన్నారు. మెటీరియల్ సక్రమంగా లేక డ్యామేజ్ అయిన పోలింగ్ కేంద్రానికి చేరకపోయినా ఆర్వో దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచిం చారు. పోలింగ్ సిబ్బంది అంతా తమకు కేటాయించిన బస్సులోనే సెక్యూరిటీ నడుమ చేరుకోవాలని ఎట్టి పరిస్థితుల లోనూ సొంత వాహనాలపై పోలింగ్ కేంద్రానికి వెళ్లరాదని అదేవిధంగా రాత్రి తప్పనిసరిగా పోలింగ్ కేంద్రంలోని నిద్రించాలని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వ్యాసార్థం లో ఎటువంటి ప్రచార కార్యాలయాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి సమయంలోనే పార్లమెంటు అసెంబ్లీ ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకో వాలన్నారు పోటీలో ఉన్న అభ్యర్థులు జాబితా, పోలింగ్ కేంద్రానికి సంబంధించి ఓటర్ల సంఖ్యను తెలిపే గోడపత్రికలను ప్రవేశ ద్వారం వద్ద బయట ప్రదర్శించా లన్నారు పోలింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ కు 90 నిమిషములు ముందు గా మాక్ పోలింగ్, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో నిర్వహించి డిక్లరేషన్ ఇస్తూ అంతా సక్రమంగా ఉన్నట్లు ధృవీకరించుకొని సరిగ్గా ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశిం చారు. సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే సమయానికి వరుసలో ఉన్న ఓటర్లలో చివరగా ఉన్న ఓటరు కు ఒకటో నెంబర్, మొదటి వ్యక్తికి చివరి నెంబర్ ఇవ్వాలని స్పష్టం చేశారు. చివరి నెంబర్ వ్యక్తి ఓటు వేయగానే పోలింగ్ కేంద్రం తలుపులు మూసివేయాలన్నారు పిఓ డిక్లరేషన్ డైరీ రాయాలని దానిలో ప్రతీ కాలమును జాగ్రత్తగా నింపాలని తొందరపాటు పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈవీఎంలు సీల్ చేయాలని రిసెప్షన్ సెంటర్లో ఈవీఎంలు పేపర్స్ అకౌంట్స్ ప్రిసైడింగ్ అధికారి డిక్లరేషన్, పిఓ డైరీ, స్టాఫ్ ఎక్విపెన్స్, పాకెట్ నెంబర్ వన్ లో మార్కుడు కాపీ ఓ టర్ జాబితా సీల్ కవరు, 17%ఖ% ఓటర్ రిజిస్టర్ సీల్డ్ కవరు పార్లమెంటు, అసెంబ్లీ ఓటర్ స్లిప్పులు వేరువేరుగా ఉంచి సీల్ చేసిన కవరు, వినియోగించిన టెండర్ బ్యాలెట్ పేపర్లు వినియోగించని 17%ఎ% పేపర్ కవరు సమర్పించాలన్నారు పాకెట్ రెండులో మార్క్ చేయబడని ఓటర్ జాబితా పోలింగ్ ఏజెంట్ల నియమకాలు సంతకాలు చేసిన పారాలు, 12 బి సీల్ కవరు, పారం 14 సీల్ కవరు, చాలెంజ్ ఓటర్లు గురించి, అందులు ,వికలాంగులు గురించి క్యాంపెనియన్ డిక్లరేషన్ సీల్డ్ కవర్, ఓటర్ల వయసు గురించి తీసుకున్న డిక్లరేషన్ సీల్ కవరు, ఛాలెంజ్ ఓట్లకు ఇచ్చిన రసీదు వసూలైన డబ్బు వగైరా, వాడని చెడిపోయిన పేపర్ సీన్లు, వాడని ఓటర్ స్లిప్పులు కవరు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈవీఎంలపై భౌతికంగా శిక్షణలో ఉన్న సిబ్బందికి అవగాహనను శిక్షణల నోడల్ అధికారి డి ఆర్ డి ఏ పి డి మీ శివ శంకర్ ప్రసాద్ మాస్టర్ ట్రైనీలు పెంపొందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పాలిట వరాలు సూపర్ సిక్స్ - బత్తుల

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం భారతీయ జనతాపార్టీ ఎన్డీఏ కూటమి ప్రజల ప్రజాశీస్సులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు వరాలుగా నిలుస్తాయని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఎన్డీఏ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ అన్నారు. గురువారం ఆయన కోరుకొండ జనసేన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించలన్న లక్ష్యంతో "తల్లికి వందనం" క్రింద అందరికీ ఏడాదికి 15 వేల రూపాయలు అందించడం, మహిళలకు ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ప్రతి రైతుకి వ్యవసాయ పెట్టుబడి కింద ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వంట పథకాలు మహిళలకు వరాలుగా నిలుస్తాయన్నారు. పవన్ కళ్యాణ్ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి లక్షలాది రూపాయలు ఆర్థిక చేయూత అందించి నిరుద్యోగాన్ని పారదోల్లడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వానికి బీసీలు అంటే ఇష్టం ఉండదని,జక్కంపూడి రాజా రాజమహేంద్రవరం ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ ను రాజానగరం నియోజకవర్గంలో తిరగకుండా చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై నేటికి చర్యలు తీసుకున్నారా అన్నారు? బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి, బీసీల హక్కులను జగన్ ప్రభుత్వం అణిచి వేయలేదా అన్నారు. జనసేన, తెదేపా, భాజపా నాయకులు కార్యకర్తలతో చాలా వరకు మమేకమయ్యానని ఎన్నికల ప్రచారానికి కావలసిన అన్ని అనుమతులు తీసుకున్నానని, తన భార్య వెంకటలక్ష్మి, కుమార్తె అల్లుడు ఒకవైపు, చిన్న కుమార్తె బందు వర్గం మరోవైపు అన్ని శ్రేణులతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి శివరాం, అడ్డాల శ్రీనివాస్, అడపా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో వైయస్సార్ పార్టీకి చుక్కెదురు

ఏలేశ్వరం .మార్చి 28. విశ్వం వాయిస్ న్యూస్...

ఏలేశ్వరం: నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, అలమండ చలమయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా చలమయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేను కాకినాడ జిల్లా వైసీపీ కార్య నిర్వాహక కార్యదర్శిగా, తుని నియోజకవర్గ పరిశీలకులుగా అధిష్టానం నియమించిందని,కష్టపడి పార్టీ కోసం పనిచేస్తున్నా పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం, బయట నుంచి వచ్చిన నాయకులు,స్థానిక నాయకులు పై పెత్తనం ఎక్కువ కావడంతో మనోభావాలు దెబ్బతిని పార్టీకి రాజీనామా చేస్తున్నాని ఆయన అన్నారు.వైసిపి పార్టీకి రాజీనామా చేశారు కదా ఇంకొక పార్టీలోకి వెళ్తున్నారా అని మీడియా సోదరులు ప్రశ్నించగా ఇంకా అలాంటివి ఏమీ లేవు త్వరలో మీకు తెలియపరుస్తానన్నారు.చైర్ పర్సన్ తో పాటు మాజీ ఎంపీపీ పాండ్రికి పార్వతి అప్పారావు, ఎస్సీ నాయకులు కాకాడ నాగేశ్వరరావు, రజక సంఘ నాయకులు అంజూరి రాజారావు, మాజీ కౌన్సిలర్లు కడింశెట్టి వాసు, సుంకర సుబ్బారావు, కార్పెంటర్స్ యూనియన్ సభ్యులు జామి ఆదినారాయణ,సింహాద్రి బ్రహ్మం,గూడవల్లి అర్జునరావు, ఆకాశపు బుల్లియ తదితరులు వైసీపీకి మూకుమడు రాజీనామా చేశారు.

రైతులకు 9 కోట్ల రుణాలే లక్ష్యం- మారిశెట్టి

- త్వరలో సొసైటీ టర్న్ ఓవర్ 50 కోట్లు

కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతులకు 9 కోట్ల మేర రుణాలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామని కోరుకొండ పిఎసిఎస్ అధ్యక్షులు మారిశెట్టి తేజోనాయుడు అన్నారు. గురువారం కోరుకొండ సొసైటీ ఆవరణలో అధ్యక్షులు మారిశెట్టి తేజో నాయుడు ఆధ్వర్యంలో సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మారిశెట్టి మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు సుమారు తొమ్మిది కోట్ల రుణాలు రైతులకు అందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటివరకు అన్ని రుణాలు కలిపి సుమారు 9 కోట్ల రుణాలు అందించమన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 57 టన్నుల విత్తనాలు, ఎరువులు విక్రయించామని తద్వారా 35.37 లక్షల రూపాయలు లాభం ఆర్జించిందన్నారు. కోరుకొండ సొసైటీ ప్రస్తుతం టర్న్ ఓవర్ 50 కోట్లు ఉందన్నారు. త్వరలో మరోసారి రైతులకు డివిడెంట్లు పంచడానికి పాలకవర్గం సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సానబోయిన మణి మల్లేశ్వరి, జాజుల నాగేశ్వరరావు, సీఈవో సుధాకర్ వర్మ, ఆకుల రమణ, గుగ్గిలం రవి, నాగం వీరయ్య దొర, సూర్య చంద్రం, అర్జునరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ సిబ్బందికి శిక్షణ తరగతులు

జిల్లా జాయింట్ కలెక్టర్



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రబీ సీజను 2023-24కు గాను రైతులు పండించిన ధాన్య మును నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారము సేకరణ చేయు నిమిత్తం, కాకినాడ జిల్లాలో గల 214 రైతు భరోసా కేంద్రాల యందు ఏ డి ఏఎస్ ఏం ఏ ఓఎస్ , వి ఏ ఏ /వి %ఖ% హెచ్ఏ , డీఈవో , టి ఏ , హెల్పర్స్ లకు శిక్షణ తరగతులు ది.28.03.2024 తేదిన విధాన గౌతమి మీటింగ్ హాలు, కలక్టరువారి కార్యాలయం, కాకినాడ నందు నిర్వహించుట జరిగినది. జాయింట్ కలెక్టర్ కాకినాడ జిల్లా వారు ధాన్యము కొనుగోలు కేంద్ర సిబ్బందికి పలు సుచనలు చేసియున్నారు. ధాన్యము కొనుగోలులో మధ్యవర్తులు ప్రమేయం లేకుండా చూడాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశించారు. ధాన్యము కొనుగోలు చేసిన ప్రతి రైతు యొక్క వేలి ముద్రలు సేకరించాలని మరియు త ద్వారా దళారులను అరికట్ట వచ్చు అని తెలియజేసినారు. గ్రామ స్థాయి లో మరియు మండల స్థాయిలో ప్రణాళిక తయారు చేసుకొని గోను సంచులను మరియు జీపీఎస్ అమర్చిన వాహనములను సిద్ధము చేసుకోవాలని ఆదేశించియున్నారు. ఎన్నికల నియమావళి తప్పని సరిగా పాటించాలని మరియు వాటిని ఉల్లంఘించిన వారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోనబడునని తెలియజేసినారు.

నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జి సమీపంలో ఇసుక ట్రెడ్జింగ్

- అక్రమ ఇసుక తరలింపులతో గామన్ బ్రిడ్జికు ప్రమాదం పొంచివుంది
- ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:

రాజమండ్రి నదీ పరివాహ ప్రాంతంలో అక్రమ ఇసుక తరలింపులతో గామన్ బ్రిడ్జి స్తంభాలు కృంగిపోవటానికి కారకులయిన వారి పై చర్యలు తీసుకోవాలి వారిని అరెస్ట్ లు చేయాలి.ఎంపీ,మంత్రి, ఎమ్మెల్యేలు ముడుపులు తీసుకుని అక్రమ ట్రెడ్జింగ్ లు నిర్వహించారు. బిజెపి, రాజమండ్రి రూరల్ భారతీయ జనతా పార్టీ రాజమండ్రి రూరల్ నాయకత్వం గామన్ బ్రిడ్జి పరిశీలన చేసినది. పిల్లర్స్ కృంగిన స్థలం పరిశీలించి ఆందోళన చెందారు.మండల అధ్యక్షులు ఎన్వీబీఎన్ ఆచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ ఆకులశ్రీధర్ ,కో కన్వీనర్ యానాపు ఏసులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జి సమీపంలో నిర్వహిస్తున్న ఇసుక తరలింపులు ,ట్రెడ్జింగ్ నిర్వహణ వలన బ్రిడ్జికి నష్టం వాటిల్లిందని దీనికి కారకులు అధికారులే అన్నారు. మైనింగ్ ,రెవెన్యూ , రవాణా విభాగాల్లో ఉన్న అవినీతే దీనికి కారణం అన్నారు. ముడుపులు తీసుకుని నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించారు. ఇప్పటికి ఇసుక ర్యాంప్ లను నిర్వహిస్తున్నారని వైసీపీ నాయకులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. అక్రమ ఇసుక తరలించే వారిని తక్షణమే అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు.బ్రిడ్జి పరిసరాలలో ఇసుక తరలింపులు నిలిపివేయాలి. లేకుంటే భవిష్యత్ లో మరింత ప్రమాదాలు జరగవచ్చని హెచ్చరించారు. గతంలో ఏడాది క్రితం భారతీయ జనతా పార్టీ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మాధవిలత దృష్టికి తీసుకెళ్ళాం కానీ వారు పట్టించుకోలేదు సరికదా మరింత ఉధృతంగా ఇసుక తరలింపులు నిర్వహించారు.బ్రిడ్జి పై ఒక వైపు మార్గాన్ని పూర్తిగా నిలిపివేసి ఒక ప్రక్క ఆందోళన చెందుతూ అధికారులు చిన్నపాటి మరమ్మత్తే అని చెప్పడం చూస్తే హాశ్చర్యం కలుగుతుంది. ప్రజలకు నిజాలు తెలియాలి. దీనికి కారకులందరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి లేకుంటే ఉద్యమానికి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. త్వరగా మరమ్మతులు పూర్తి చేసి బ్రిడ్జి మార్గాన్ని కొనసాగించాలి అలాగే భవిష్యత్లో ఈ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మన్నెం శ్రీనివాస్,బోగవల్లి వెంకట రామారావు,వి.కుబేరరావు, బోడాసింగ్ రాజేష్, కండెల్లి రామారావు,జొన్నలగడ్డ శ్రీనివాస్, షేక్ వలీ,పాలడుగుల గాంధీ, సి.నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా భరత్ రామ్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం..

- ఎమ్మెల్యే సీటు భరత్‌కు కేటాయించడంతో ఆదిరెడ్డి కుటుంబంలో వణుకు
- భరత్ అంటే విజన్ వాసు అంటే ప్రిజన్ - ఎన్నికలలో గెలవలేక మైండ్ గేమ్ ఆడుతున్న ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

వచ్చే ఎన్నికలలో భరత్ రామ్ ఎమ్మెల్యేగా ఎన్నికల్లో నెగ్గడం ఖాయమని,అత్యధిక మెజార్టీ కోసమే ప్రయత్నం చేస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాలిక శ్రీనివాస్ అన్నారు.గురువారం రాజమహేంద్రవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు లేని వ్యక్తికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా సీటు కేటాయించిందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే గా ఆదిరెడ్డి భవాని చేయలేని పనులు భరత్ రామ్ చేసి రాజమహేంద్రవరం అభివృద్ధి పథంలో ఉంచారు. ఆయన చేసిన పనులు చూసిన ప్రజలు ఎమ్మెల్యేగా భరత్ రామ్ ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని,భరత్ రామ్ అంటే విజన్ అని, వాసు అంటే ప్రిజన్ అని అన్నారు.భరత్ అంటే రోషం అని వాసు అంటే మోసం అని విమర్శించారు.ఆదిరెడ్డి వాసు రాజమండ్రి తన అడ్డా అని చెప్పుకుంటున్నారని అది ఎవరి అడ్డా యో రాజమండ్రి ప్రజలు వచ్చి ఎన్నికల్లో నిర్ణయిస్తారని అన్నారు. కప్పు గంతుల ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మున్సిపల్ కార్మికుల దగ్గర పర్సంటేజీలు మింగారని అన్నారు. మేయర్ గా ఆది రెడ్డి వీర్రాఘవమ్మ పనిచేసిన సమయంలో డీజిల్ కుంభకోణం, నెమలి మాంసం కోసం ఆరోపణలు వచ్చాయని తెలిపారు. పర్సంటేజీలు తీసుకునే కుటుంబం ఆదిరెడ్డి కుటుంబం అని ఎద్దేవా చేశారు. పర్సంటేజీ ల పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వడ్డీల వాసు ఎమ్మెల్యేగా రాజమండ్రి నుంచి పోటీ చేస్తున్నారని అన్నారు. భరత్ రామ్ వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు.ఈ విషయం జీర్ణించుకోలేని ఆదిరెడ్డి కుటుంబం బ్లేడ్ బ్యాచ్ అని, గంజాయి బ్యాచ్ అని మైండ్ గేమ్ రాజకీయాలు ఆడుతున్నారని. మరో రెండు నెలల్లో ఆదిరెడ్డి కుటుంబం ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. బ్రాహ్మణులు పైన, జైన్లు పైన రౌడీయిజం చలాయించినట్లు సెల్ఫోన్ రికార్డులు సృష్టించి భరత్ రామ్ పై బురద జల్లేందుకు ప్రయత్నిస్తే ప్రజలు నమ్మరని అన్నారు. బ్రాహ్మణులు, జైన్లు, ఇతర మతాలవారు అంటే వైసీపీకి గౌరవం అని అన్నారు. క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని అంటున్నారని 14 సంవత్సరాల క్రితం ఆదిరెడ్డి అప్పారావు ను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వల్లే అప్పట్లో అప్పారావు పార్టీ నుంచి సస్పెండ్ చేశారని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలలో భరత్ రామ్ అనే ఒక్క రామబాణంతో పునాదులతో సహా పెకలించి వేస్తామని అన్నారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లా వెంకటేశ్వరరావు,ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ సురేష్, ఉదయ రాణా,ఎండి రమిజ్ ,భాష ,డాక్టర్ సింగంపల్లి కార్తీక్,ఎస్కే మస్తాన్, మస్తాన్ బేగ్,తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ఎన్నికలకు కూటమి సన్నద్ధం

విశ్వం వాయిస్ న్యూస్

రామచంద్రపురం పట్టణంలో స్థానిక ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు చిక్కాల దొరబాబు ఆధ్వర్యంలో స్టేట్ ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు చింతపల్లి బన్నీ అధ్యక్షతన జనసేన, టీడీపీ కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది.ఈసందర్భంగా దొరబాబు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా నియోజకవర్గంలో అన్ని వర్గాలను కలుకుంటూ పని చెయ్యడం జరిగిందని, రామచంద్రపురం జనసేన, టీడీపీ టికెట్ జనసేనకి వస్తుందని అనుకుంటే చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు టీడీపీ కి కేటాయించడం వలన వాసంశెట్టి సుభాష్ కి అవకాశం వచ్చిందన్నారు. అయితే ఎప్పటి నుండో వున్న పోలిశెట్టి చంద్రశేఖర్ తో సహా అందరూ కూడా సుభాష్ కి మద్దతుగా నిలవాలని కోరారు.అలానే జిల్లా నాయకులు బుంగ రాజు మాట్లాడుతూ మాకు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సుభాష్ ని గెలిపించే బాధ్యత భుజాలుపై మోస్తూ గెలుపుకి కృషి చేస్తాం మన్నారు.జనసేన,టీడీపీ కూటమి అభ్యర్థి అయిన వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నేను ఎక్కడి నుండో వచ్చిన వాడిని అయినా మిలో ఒక్కడిగా భావించి గత ఇరవై రోజులుగా నియోజకవర్గంలో వున్న గ్రామాలలో పార్టీ గెలుపుకి కృషి చేస్తున్న కార్యకర్తలకు మరియు నాయకులులకు కృతజ్ఞతలు తెలియజేసారు.జనసేన నాయకులు,కార్యకర్తలు ఇప్పటి వరకు అనేకమైన ఇబ్బందులు పడ్డారని ఇకమీదట మీతరుపున నేను పోరాడతానన్నారు. గెలుపు ఓటములు పక్కన పెడితే ఇప్పుడు ఎప్పుడు ఇక్కడే నియోజకవర్గంలోనే మిలో ఒక్కడిగా ఉంటానని అన్నారు.ఇంతకాలం నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన పోలిశెట్టి చంద్రశేఖర్ అలానే చిక్కాల దొరబాబు ఆధ్వర్యంలో జరగబోయే ఎన్నికలు దగ్గరలో ఉండటం వలన సమయం చాలా తక్కువగా ఉందని అందరూ కలిసి పనిచేస్తే భారి మెజారిటీతో గెలుస్తాం అని అన్నారు.పట్టణంలో సుభాష్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది.ఈకార్యాలయం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని,పార్టీ కార్యక్రమాలన్నీ ఇక్కడ నుండే జరుగుతాయని, కార్యకర్తలు, అభిమానులు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపాటి రాజా, చింతపల్లి అర్జున్,గద్దం పల్లంరాజు,చిక్కాల సుబ్బారావు, అక్కిరెడ్డి శ్రీను, కంచుమర్తి బాబురావు, అరిగేళ్ళ నాగేశ్వరావు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

పేద మహిళలకి ఏడాదికి లక్ష రూపాయల సాయం

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

జాతీయ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ. ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్. దేశంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేద మహిళ కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసే పథకాన్ని హామీ ఇస్తుందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ చెప్పారు. గురువారం ఈతకోట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పొలింగ్ బూత్ కమిటి నాయకులతో జరిగిన సమావేశంలో జంగా గౌతమ్ మాట్లాడారు. పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు.. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని .. పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకాన్ని రూపొందించిందని గౌతమ్ అన్నారు. దేశంలోని రైతులను, కార్మికులను, బలహీన వర్గాలనూ ఆర్థికంగా అభివృద్ధి లోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రతి సమూహానికి ప్రత్యేక హామీలను ఇస్తుందని అన్నారు. దేశంలోనూ, రాష్ట్రం లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పి సి సి ఉపాధ్యక్షులు ముషినీ రామక్రిష్ణ రావు, పి సి సి ప్రధాన కార్యదర్శి మాచవరపు శివన్నారాయణ. అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లి హరిచంద్ర ప్రసాద్, ముల్లేటి వెంకటేశ్వరరావు, రౌతు ఈశ్వరరావు, కంటిపూడి ప్రసాద్, పల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హెూం ఓటింగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

రూరల్ ఆర్వో తేజ్ భరత్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హెూమ్ వోటింగ్ పై రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అధికారులు, బి ఎల్ వో లు మార్గదర్శ కాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టరు ఏన్.తేజ్ భరత్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం సాధారణ ఎన్నికలు-2024 కి సంబంధించి సహాయ రిటర్నింగ్ అధికారులకు , డిప్యూటీ తహశీల్దార్లకు మరియు సెక్టార్ అధికారులకు, జెసి ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో తేజ్ భరత్ మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హెూం ఓటింగు కోసం ఎన్నికల కమీషన్ మార్గదర్శకా లను విడుదల చెయ్యడం జరిగింది అని పేర్కొన్నారు. ఆమేరకు సదరన్ ధ్రువపత్రాలు ఉన్న 18 ఏళ్లు నిండిన ఓటర్లు, 85 సంవత్సరాలు నిండిన ఓటర్ల ను గుర్తించి, వారికి హెూం ఓటింగు పై అవగాహన కల్పించాలని కోరారు. ఓటు హక్కును వినియోగించు కోవడం కోసం పోలింగ్ కేంద్రానికి రాలేని వారికీ ఫారం 12 డి అందజేసేందుకు నిర్దేశించిన నియమాలను వివరించడం, స్వయంగా పోలింగ్ కేంద్రానికి వొచ్చి ఓటు హక్కును వేసే ఆసక్తి ఉన్న వారి నుంచీ ఆమేరకు నిర్ధారణ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో సహాయ రిటర్నింగ్ అధికార్లు మరియు తహశీల్దార్లు వై. కె. వి. అప్పారావు , బి. రమాదేవి, ప్రధానోపాధ్యాయులు , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిరెడ్డి కుటుంబం రాజమండ్రికి అభివృద్ధి చేశారా..?

- రాజమండ్రికి వరం మార్గాని భరత్
- టీడీపీ అసత్య ఆరోపణలు సరికాదు
- 25 శాతం కమీషన్లకు కక్కుర్తిపడే రకంకాదు
- టీడీపీ హయాంలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు
- వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకురాలు మార్గాని సుశీల

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

రాజమండ్రికి ఎంపీ మార్గాని భరత్ రామ్ ఒక వరమని ఆయన వల్ల అభివృద్ధి జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మార్గాని సుశీల కొనియాడారు.గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా మెడికల్ కాలేజీ, మోరంపూడి ఫ్లైఓవర్,పార్కులు, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు.ఆదిరెడ్డికుటుంబం మేయర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులు చేపట్టినా ఒక్కరికీ కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదన్నారు.భరత్ ఏకంగా 40 వేల మందికి ఇటీవల ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేశారని సుశీల గుర్తు చేశారు.అభివృద్ధి పనుల్లో భరత్ 25 శాతం కమీషన్ తీసుకుంటారని టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భరత్ కమీషన్లకు కక్కుర్తిపడే వ్యక్తి కాదన్నారు.మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణానికి భరత్ చేసిన కృషి అందరికీ తెలుసన్నారు. భరత్ ను విమర్శిస్తే సహించేది లేదన్నారు.గతంలో ఎవరూ చేయని విధంగా భరత్ అభివృద్ధి చేస్తున్నారని సుశీల చెప్పారు. టీడీపీ నాయకులు అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో వేసవి క్రీడా శిక్షణ తరగతులు

- ఏప్రిల్ 26తేదీ నుంచి మే25తేదీ వరకు,
- ఉచిత బస్సు సౌకర్యం కలదు
- సమయం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు
- ఉచిత బస్సు సౌకర్యం
- రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టి.కె విశ్వేశ్వర రెడ్డి వెల్లడి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

బొమ్మూరు నుండి కేశవరం రోడ్డులోని వెంకటనగరం దగ్గర రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో ఏప్రిల్ 26 తేదీ నుంచి మే 25 తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు స్కూలు చైర్మన్ టి.కె విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. రాజమండ్రి, అలాగే పరిసర ప్రాంత విదార్థులు ఈ శిబిరానికి హాజరు కావచ్చని సూచించారు.ఉచిత ఏసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రి మహిళా కళాశాలలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోబోటిక్స్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్, హ్యాండ్ రైటింగ్, కిక్ బాక్సింగ్, కరాటే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్, వెస్టర్న్ డాన్స్, హార్స్ రైడింగ్, రైఫిల్ షటింగ్, స్కేటింగ్, ఆర్చరీ లలో శిక్షణ ఇస్తామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 7:30 నుంచి 11. 30 గంటల వరకు శిక్షణ ఉంటుందని విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. త్రీడి ప్రింటింగ్, డిజైనింగ్, బేసిక్ ఎలక్ట్రానిక్స్ సర్క్యూట్ లలో శిక్షణ ఉంటుందన్నారు. బెస్ట్ స్టూడెంట్ కి 30 వేల రూపాయల విలువైన బహుమతులు ఇస్తామని, పాల్గొన్నవాళ్ళు కూడా తాము తయారు చేసిన వస్తువులు తీసుకెళ్లవచ్చని ఆయన సూచించారు. ఇలాంటి అంశాలతో పెద్దఎత్తున వేసవి శిక్షణ శిబిరం తమ స్కూల్లోనే నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో రైఫిల్ షటింగ్, ఆర్చరీ హార్స్ రైడింగ్ లలో రెండు సార్లు పోటీలు కూడా నిర్వహించామని విశ్వేశ్వర రెడ్డి గుర్తుచేశారు. కిక్ బాక్సింగ్, కరాటే, మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు శామ్యూల్ రాజు, రైఫిల్ షటింగ్, ఆర్చరీ శిక్షకుడు సి.హెచ్ వేణు సమావేశంలో పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేసిన రమణారావు

అమలాపురం రూరల్ -విశ్వం వాయిస్

అమలాపురం రూరల్ మండలం తాండవ పల్లి కి చెందిన సరెళ్ల సంపదరావు కుమార్తె ప్రమీల పుట్టుకతోనే వికలాం గురాలు అవ్వడంతో ప్రమీల తిరిగేందుకు ట్రై సైకిల్ లేక పడుతున్న ఇబ్బందులను పలువురు అమలాపురం నియోజకవర్గ సీనియర్ వైఎస్సార్ సిపి యువజన నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన రమణారావు ప్రమీల అవసరాలకు ట్రై సైకిల్ సమకూర్చారు. ప్రమీల కుటుంబ సభ్యులకు గురువారం ట్రై సైకిల్ ను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.ట్రై సైకిల్ అందజేసిన రమణారావుక

ఎన్నికల కోసం"కంట్రోల్ రూమ్"

ఆర్వో జే వెంకటరావు వెల్లడి

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

మే 13 న జరగనున్న ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు తెలిపారు. మిలిటరీ రోడ్ శారదాదేవి ఆలయ ప్రాంతంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ భవనంలో ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటయిందన్నారు. 24 గంటలూ నిరంతరాయం గా పనిచేసేలా మూడు షిఫ్ట్ లలో 12 మంది ఉద్యోగులు ఈ కంట్రోల్ రూమ్ లో పని చేస్తారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే ప్రజలు ఈ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2349400 కు సమాచారం అందజేయవచ్చునని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలిని పటిష్టవంతంగా అమలు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఆర్వో కోరారు. ఈ కంట్రోల్ రూమ్ కేవలం ఎన్నికలకు సంబంధించి మాత్రమే ఏర్పాటు చేశామని ఆర్వో స్పష్టం చేశారు.

అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అభిమానులకు ఆహ్వానం

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

29-03-2024 శుక్రవారం ఉదయం 8.30 గంటలకు అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణం నుంచి అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ పినిపే విశ్వరూప్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనవాల్సిందిగా క్యాంప్ కార్యాలయం రవాణా శాఖమంత్రివర్యులు పిలుపునిచ్చారు

గీతకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

రాజవొమ్మంగి మండలం భారతీయ జనతాపార్టీతెలుగు దేశం పార్టీ మరియు జనసేన పార్టీ కూటమితో అరకు ఎంపీ అభ్యర్థిగా శ్రీ మతి కొత్త పల్లి గీత ను ఎన్నుకున్నందున రాజవొమ్మంగి మండల బిజెపి తెలుగు దేశం పార్టీ,మరియు జనసెన పార్టీ మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెలుగు దేశం మండల అధ్యక్షులు గొల్ల పూడి పెడ్డి రాజు,అలాగే బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు, రాజవోమ్మంగి మండల మూడు పార్టీ లు కూటమిగా పని చేసి భారీ మెజారిటీ తో ఎంపీ అభ్యర్థి కొత్తపెల్లి గీతను గెలిపించాలని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమం లో జనసెనా బిజెపి అలాగే తెలుగు దేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు,

సత్యమేవ జయతే...సత్యానికి ఆశీస్సులు... అసత్యానికి శాపాలు...

శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో స్వయంభు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డిశ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యంతో సహవాసం చేస్తే భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, అసత్యాన్ని పట్టుకు వేలాడితే శాపాలు వెంటాడుతాయన్నారు. తాను దంపత సమేతంగా చేసిన సత్య ప్రమాణం ఫలితాన్ని లక్ష్మీ గణపతి అందించారని సత్య ప్రమాణంపై స్వామి వారు తమ శక్తిని ప్రదర్శించారని, దీనికి తోడు అనపర్తి గ్రామ దేవత శ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారి మహత్యం ప్రకటితం అయ్యిందన్నారు. తను ఎవరిని విమర్శించడానికి ఈ వ్యాఖ్యలు చేయడం లేదని, తనకు కేవలం భగవంతుడిపై గల విశ్వాసాన్ని ప్రకటిస్తున్నానన్నారు. బిక్కవోలు లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకున్న వారిలో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులతో బాటు దేవస్థానం చైర్మన్ ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి (మునుసబు) తమ్మిరెడ్డి నాగ శ్రీనివాసరెడ్డి, జంగా గంగాధర్ రెడ్డి, బుద్దాల కన్నారావు, వంగ రామకృష్ణారెడ్డి, గువ్వల సత్తిరెడ్డి, కుప్పెల శ్రీనివాసు, పులిమి శ్రీనివాస్, పాపదాసు మురళి, వంగా సుబ్బారావు, తాళ్ల నిరంజన్ రెడ్డి, పల్లి లక్ష్మణరావు, బ్రహ్మదేవం శ్రీను, కడవల శ్రీను, తదితరులు ఉన్నారు

సీతానగరం ఎంపీడీవో ఆధ్వర్యంలో బి ఎల్ ఓలకు అవగాహనా

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో బిఎల్ఓ లకు ఎంపీడీవో కార్యాల యంలో గురువారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి ఎమ్మార్వో సర్వేశ్వర మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న సచివాలయం సిబ్బంది సెక్రటరీలకు, వీఆర్వోలకు సహకారం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు గ్రామస్థాయిలో పోస్టర్లు ప్రచారం, పార్టీల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కోడ్‌ను ఎవరైనా హద్దు మీరితే ఉపేక్షించేది లేదని అన్నారు.

పేదలను దోచుకునే వైసిపి పార్టీని ఇంటికి సాగనంపుదాం

- సంపద సృష్టించే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం:కొండబాబు

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

పేదల సంపదను దోచుకునే వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగ నంపి సంపద సృష్టించే చంద్రన్న ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమడి కొండబాబు గురువారం స్థానిక 20 వ డివిజన్ రణదీప్ నగర్ మహాలక్ష్మి నగర్ ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో పన్నులు, అధిక ధరలతో పేదల రక్తం జలగల్లా పీల్చి దోచుకున్నారని, వైసిపి పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని, రాష్ట్ర పరిస్థితుల దృశ్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆస్తులను, ప్రజాధనాన్ని, పాటు పకృతి వనరులను కూడా దోచుకున్నారని, సొంత ప్రయోజనాల కోసం అక్రమ సంపాదన కోసం తప్ప నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన దాకులాలు లేవని, వైసిపి దోపిడీ రాజ్యాన్ని అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సారధ్యంలో చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గొరుసు దుర్గారావు, ఆకుల దుర్గాప్రసాద్ జాన్ వెస్లీ, కామాడి బైరస్వామి, ఆకుల శ్రీధర్ స్వామి, సి.హెచ్. నాగరాజు, పాలేపు నాగేశ్వరరావు, ఆకుల విక్టర్ రాజు, పినపోతు శ్రీను, ఆకుల రవికుమార్ వర్మ, కొల్లు ప్రసాద్, ఓలేటి ఆదినారాయణ, చెక్క గోవరాజు, కాలాడి ఏడుకొండలు, దేవానందం, శ్రీను, కోపనాతి రవి వర్మ, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

తూ.గో.జి ప్రజలు అమాయకులం:

మా తూ.గో.జి అంటే అన్నీ ప్రత్యేకతలే...

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

జిల్లాలో పెద్ద దేవుళ్ళు, అన్నవరం సత్తెన్న, ద్రాక్షారం భీమన్న, ఇది ద్రాక్షారం కాదు దక్షారామం, నోరు తిరగక ద్రాక్షారం చేసేసేం. అంతర్వేది నరసన్న. సామర్లకోట అనే చామర్లకోట దగ్గర భీమవరంలో కుమారారామ భీమన్న, అమ్మ అష్టాదశ పీఠాలలో ఒకటి, పాద గయగా ప్రసిద్ధి చెందినది, పురుహూతికా శక్తి ఉన్న పిఠాపురం అనే పీఠికాపురం. రాజమండ్రి లో ఎక్కువ మందికి తెలియనిది ముఖ్యమైనది, రాజమండ్రి రయిల్వే స్టేషన్ ఎదురుగా రోడ్ పక్కనున్న కన్నమ్మ దేవాలయం, ఇది రాజరాజనరేంద్రుని కాలం నాటిది. ఆలయం చిన్నది,బాగుంది కూడా. రాజమండ్రి లో పెద్దంజనేయ స్వామి ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయం, గోదావరి గట్టున ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయం., గొల్లల మామిడాడ రామాలయం, ర్యాలి జగన్మోహనుడు, ఐనవిల్లి గణపతి, ముఖ్యమైన వాడు మందపల్లి శనీశ్వరుడు. కడలి కపోతేశ్వరుడు, పలివెల కొప్పు లింగేశ్వరుడు,బిక్కవోలు సుబ్రహ్మణ్యేశ్వరుడు,వాడపల్లి వెంకన్న, స్వతంత్ర పోరాటం లో ప్రసిద్ధికాంచినవాడు. యానాం వెంకన్న, మురమళ్ళ వీరభద్రుడు, పెళ్ళి కాని వారు, ఆలస్యమవుతున్నవారు, ఇక్కడ కల్యాణం చేయిస్తే, చేయించుకున్నవారికి వివాహం తొందరలో అవుతుంది, నాది గేరంటీ. చెబితే చాలా ఉన్నాయి. అడుగడుగున గుడి ఉంది. నాకు తెలిసినవి, గుర్తున్నవి.

ధవళేశ్వరం దగ్గర ఆనకట్టు కట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజనీరు కాటన్ మహాశయుడు, ఈయనకు కుడి చెయ్యి ఓవర్సీర్ వీరాస్వామి. కాటన్ దొర పని మొదలు పెట్టేముందుగా పొడుగ్గా పెద్ద పెద్ద తాటాకు పాకలేయించాడు, పాపం, మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకుని తినెయ్యడం తెలియని వాడు, ఆఫీసు, పని వారికోసం. శంకుస్థాపన చెయ్యాలంటాడు, ముహూర్తం పెట్టించాలంటాడు,వీరా స్వామి. జిల్లానుంచి, అప్పటికి ఒకటే గోదావరి జిల్లా, వేద పండితులు వచ్చి చేరేరు, ముహూర్త నిర్ణయం కోసం, నూట ఏభయి మంది. వీరిని పిలిచి సభ ఏర్పాటు చేసి కాటన్ దొరని పిలిచాడు, వీరాస్వామి. వేద పండితులంతా ఏక కంఠంతో, వందల సంవత్సరాలు ఉండవలసిన కట్టడం,లక్షల ఎకరాలకి నీరిచ్చేది, మీరనే "లిక్విడ్ గోల్డ్", మీరు మంచి మనసుతో చేస్తున్న సత్కార్యం, మొదలు పెట్టడానికి మంచి ముహూర్తం కావాలన్నారు. నీటికి "లిక్విడ్ గోల్డ్" మాట కాటన్ దొరన్నది. దానికాయన, నాకు నమ్మకం లేదని అంటూ, కొద్ది క్షణాలలో ఏమి జరగబోతున్నది చెప్పగలరా? అని ప్రశ్నిస్తే, సభ నిశ్శబ్దమయిపోయింది. ఒక చాకులాటి యువకుడు, సభ చివరినుంచి లేచి, కొన్ని క్షణాలలో మీపై విష ప్రయోగం జరుగుతుందని అన్నాడు. ఆయన నవ్వి వెళ్ళిపోబోతూ చేయి పైకెత్తితే, కొత్తగా వేసిన తాటాకులలోని ఒక తేలు ఆయన చేతి వేలుపై పొడిచింది. కాటన్ దొర ఒక్క సారి అరిచాడు బాధతో, వెంటనే ముహూర్తానికి శంకు స్థాపన చేయడానికి ఒప్పుకున్నాడు. ఒక్క సారిగా నూట ఏభై కంఠాలు ఉరిమాయి, వేద స్వస్తి పలికేయి, ఆశీర్వదిస్తూ. ఈయన నొప్పి మాయమైపోయింది. వీరాస్వామి, కాటన్ సంతోషించారు, పండితుల ప్రతిభకి. ముహూర్త నిర్ణయమయింది, ఆ సమయానికి కాటన్ శంకుస్థాపన చేశాడు, గోదావరి తల్లి పై ఆనకట్టకు, ధవళేశ్వరం దగ్గర..



కవులు కళాకారుల గురించి చెప్పాలంటే కడియం శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి వీరిల్లు పూర్తిగా నేల మట్టమైపోయింది. మన అభిమాన రచయిత శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ఊరు పొలమూరు, అనపర్తి దగ్గరలో. వీరిల్లు కూడా ప్రస్తుతం లేదు. మరొక జంట కవులు రామ కృష్ణ కవులు పిఠాపురం, వీరిల్లు ఉన్నది లేనిది కూడా తెలియదు. మరొకరు నవయుగ వైతాళికుడు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు వారి ఇళ్లు నలభై ఏళ్ళు పైన అయింది. ప్రస్తుతం ఎలా ఉన్నది తెలియదు. కళాకారుల గురించి చెప్పలంటే చాలా ఉంది కాని, భరత నాట్యం, సాహిత్యం దండిగా ఉండే స్త్రీలకు కాణాచి మురమండ, మానేపల్లి, పెద్దాపురం. కాల క్రమేణా వీరు భోగ స్త్రీ లయిపోయారు, సానులయిపోయారు. భోగం మేళాలు నిషేధించక ముందు, వీరి నాట్యం చూడతగినదిగా ఉండేది. నాట్యం లో మందూక శబ్దానికి నృత్యం చేయడం కష్టమట. అది వీరు అవలీలగా చేసేవారు, నేనెరిగున్నంతలో. ఇందులో రెండూళ్ళు నేనెరుగుదును. మురమండ మా ఊరికి రెండు కిలోమీటర్ల లోపు. రెండవది మానేపల్లి. జిల్లా లో ప్రసిద్ధి పొందిన దాతలు, పిఠాపురం మహారాజు, వంద సంవత్సరాల కితం వంద ఎకరాల భూమిని వ్యవసాయ యూనివర్సిటీకి దానంగా ఇచ్చిన కృత్తివెంటి పేర్రాజు పంతులు, దానానికి మారు పేరు పాతూరి బులి వెంకమ్మ, అన్నదానానికి ప్రసిద్ధులు, కొవ్వూరి బసివి రెడ్డి, డొక్కా సీతమ్మ, జోగన్న దంపతులు. చివరికి అన్ని ఆస్థులూ అమ్మి అన్నదానం చేసిన తల్లి, వర్ణ భేదం చూపక. అమర వీరుడు అల్లూరి సీతారామరాజు చదువుకున్నది రామచంద్రపురం హైస్కూలులో.

మా జిల్లాలో మడత కాజాకి ప్రసిద్ధి తాపేశ్వరం, మడతలుగా ఉంటుంది కాజా. మడత మడతకీ, పాకం ఉంటుంది. నోట్లో వేసుకుంటే కరిగిపోతుంది. మరొకటి కాకినాడ కోటయ్య కాజా. ఇది చూస్తే ముదురు గోధుమ రంగులో కనపడుతుంది, దొండ కాయలాగా. నోట్లో పెట్టుకు కొరికితే అబ్బో అంతా తియ్యదనమే. ప్రపంచ ప్రసిద్ధి కాంచినది మా ఆత్రేయపురం పూతరేకు. దీని గురించి తెలియని వారుండరు. కాని మళ్ళీ చెబుతా. ఉల్లిపొరలాటి, బియ్యపుపిండితో చేసిన ఒక రేకు, దానినే పూత రేకంటాం. వీటిని నాలుగైదు తీసుకుని పంచదార మెత్తగా చేసినది వేస్తూ అప్పుడే కాచిన నెయ్యి వేస్తూ చుడతారు. ఇందులో యాలికలు పొడి కూడా వేస్తారు. ఇవితినాలిగాని రుచి వర్ణించి చెప్పడం కష్టం. అదో గడి పల్లెటూరు, పేరు ఉత్తరకంచి, ఆవూళ్ళో ఉదయమే పాకం గారెలేస్తాడు, ఒక సారే,పాకలో, దానికే క్యూ. కారుల్లో వెళ్ళి తింటారు. కాట్రావులపల్లి, జగ్గంపేటకి నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. నవంబరు నెల మొదలు మొక్క జొన్న పొత్తులు కాల్చి అమ్మే కుంపట్లు ఎన్నో, లెక్కలేదు. ప్రత్యేకంగా వచ్చి తింటారు, కార్లలో. పచ్చిపొత్తులు కొని పట్టుకుపోతారు. వీటి రుచి ప్రత్యేకం. తినాలి, రుచి చెప్పడం తేలిక కాదు. పెసరట్లకి ప్రసిద్ధి బిక్కవోలు, ఇప్పుడు ఎవరేనా వేస్తున్నారో లేదో తెలియదు. వీటిలో చేరినదే కాకినాడ సుబ్బయ్య హొటల్. దీని గురించి చాలా మందికి తెలుసు. పండూరు,సర్పవరం ,పేరుగాంచిన మామిడితాండ్రకి ప్రసిద్ధి.

ఇన్ని చెప్పేరు, మీగురించి చెప్పలేదేమనికదా అంటున్నారు. ఆయ్! తూ.గో.జీ వాళ్ళమండీ ఉత్తి అమాయకులమండి, కుడుము చేతికిస్తే పండగనుకుంటామండి. అందరినీ నమ్మేస్తామండి. అందరూ మావాళ్ళేనను కుంటామండి. మనసులో ఉన్నదేదో, ముఖం మీద అనేస్తామండి, ఏదీ దాచుకోలేమండి. నమ్మితే ప్రాణం ఇచ్చేస్తామండి. ఆయ్! మా ఊతపదమండి, అండీ అనకుండా ఉండలేమండి. ఇప్పుడు చెప్పండి మేము అమాయకులం కాదాండీ ?

పల్లపుచామవరం భూముల సాగుకు ఏలేరు జలాలను ఇప్పించండి

పల్లపుచామవరంలో హోరెత్తిన వరుపుల ప్రచారం ...!

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

500 ఎకరాల విస్తీర్ణం ఉన్న పల్లపుచామవరం వ్యవసాయ సాగు భూములకు ఏలేరు రిజర్వాయర్ ఎడమ కాలువ నుంచి సాగు నీటిని అందించాలని వరుపుల సుబ్బారావును పల్లపుచామవరం రైతు గంటా అప్పారావు కోరారు. సుమారు 150 ఎకరాల సాగు ఆయకట్టు ఉన్న పల్లపుచావరంలోని గుర్రప్పచెరువు నీరు అంతా కేవలం మెరకచామవరంలోని సాగు భూములకే ఉపయోగపడుతుంది తప్ప మా పల్లపుచామవరం సాగు భూములకు ఎంత మాత్రమూ ఉపయోగపడదని వరుపులకు రైతు గంటా అప్పారావు వివరించారు. మళ్ళీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ రైతుల సమస్యను పరిష్కారం నిమిత్తం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని వరుపుల హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం పల్లపుచామవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు గురువారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకూ గడప గడపకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచారం హోరెత్తింది.

తొలుత పార్టీ స్థానిక నాయకులు గొరకపూడి రాజు, గొరకపూడి శ్రీనివాస్, దాసరి రఘు నేతృత్వంలో వరుపులకు మంగళ వాయిద్యాల శబ్ద విన్యాసాలతో ఘన స్వాగతం పలికారు. వారి ఇంటి వద్ద వరుపులకు పూల మాలల వేసి ఘనంగా సత్కరించారు. అక్కడ అల్పాహారం కొద్దిపాటి విరామం అనంతరం నేరుగా ఎస్సీ కాలనీలోకి పాదయాత్ర ప్రచార బృందం బయలు దేరింది. కాలనీలోని భారతరత్న బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన వరుపుల ఆయన దివ్య స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్థానిక సోమాలమ్మ గుడిలో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆ సమీపంలోని క్రైస్తవ పాస్టర్ పూసల గాబ్రియేల్ ప్రార్థనా మందిరం వద్ద ప్రచారంలో భాగంగ వరుపుల విజయాన్ని కోరుతూ ఆయనకు గాబ్రియేల్ దైవ ప్రార్థన చేసారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి కాకినాడ ఎంపీ అభ్యర్థి చెలమలశెట్టి సునీల్ గెలిపించండని కోరుతూ నినాదాలు రాసి ఉన్న బనీన్లను ధరించిన కొంత మంది దళిత యువకుల బృందం ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కాలనీలో ఇంటింటికీ ప్రచారం పూర్తైన తర్వాత స్థానిక నాయకుడు గుండబోలు కొండబాబు స్వగృహంలో ప్రచారం కర్తలకు మంచి ఆతిథ్యం ఇచ్చాక ఓసి కాలనీలోనికి ప్రచారం ప్రవేశించింది.

పార్టీ శ్రేణులు వెంట రాగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, కర పత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరొక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి, రాష్ట్రాధికారాన్ని అందించ వలసిందిగా వరుపుల కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గం పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి సునీల్ ఎంపీ అభ్యర్థి గాను, నేను మన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, సునీల్ ను, నన్ను, ముఖ్యమంత్రిగా జగన్ని భారీ ఆధిక్యంతో విజయాన్ని చేకూర్చాలని వరుపుల ఆయా కుటుంబీకులను కోరారు. మన ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ ప్రభుత్వానికి మరొక్కసారి కూడా అవకాశం ఇచ్చి పట్టంగట్టండని విజ్ఞప్తి చేశారు. వరుపుల ప్రచారం చేసుకుంటూ మున్ముందుకు వెళుతూ ఉండగా గ్రామంలోని ప్రతీ వీధిలోనూ ప్రభుత్వం తరఫున పరిష్కరించాల్సిన ప్రజల సామాజిక సామూహిక అభివృద్ధి అవసరాలు అన్నింటిని వరుపులతో చెప్పి పూర్తి చేయిస్తానని, ఆయన తరఫున అ భాధ్యతను నేను తీసుకుంటున్నాని చెప్పి గ్రామ పార్టీ ప్రధాన నాయకుడు గొరకపూడి శ్రీనివాస్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ వరుపులకు ఓటేసేలా ప్రజలను గొరకపూడి ఒప్పించారు.

ప్రచారం చివరి వరకూ వరుపులకు, ప్రచార బృందానికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులు ఇచ్చారు. విజయ తిలకం దిద్దారు. వీధి వీధినా పెద్ద ఎత్తున బాణా సంచాను కాల్చారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలం సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు, గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, రౌతులపూడి ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, పల్లపుచామవరం మాజీ సర్పంచ్, సచివాలయం 2 కన్వీనర్ మొగిలి కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కామిరెడ్డి నాగేశ్వరరావు, ఎన్నికల బూత్ కన్వీనర్ బండారు ఏసుబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి ద్వారంపూడి శ్రీకారం

ఆలయాల్లో సతీసమేతంగా పూజలు

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

శుక్రవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సతీమణి మహాలక్ష్మితో కలిసి ముహూర్తం ప్రకారం ఉదయం 9.28 నిమిషాలకు పలు ఆలయాలను దర్శించారు. తొలుత జయేంద్రనగర్‌లోని వినాయకుని ఆలయం, సాంబమూర్తినగర్‌లోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయం, వెంకట్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం, సూర్యారావుపేటలోని త్రిపురసుందరి ఆలయాలకు వెళ్ళి అక్కడ సతీసమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు చోట్ల పట్టు వస్త్రాలతోపాటు ఎన్నికల ప్రచారం కోసం రూపొందించిన కరపత్రాలను కూడా ఉంచి భగవంతుని ఆశీస్సులు కోరారు. ఎమ్మెల్యే ద్వారంపూడి వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక కాగలనన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన ఐదేళ్ళలో కాకినాడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. చేసిన అభివృద్ధి, ప్రజల ఆశీస్సులతో మరోసారి విజయం తనదేనన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం కోసం పరితపించే సీఎం జగన్‌తోపాటు ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రజలను కోరారు.

కొల్లు బాబ్జి ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఇజ్రాయెల్

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో పుత్ర వియోగంతో బాధ పడుతున్న కొల్లు సత్యనారాయణ(బాబ్జి) ని ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్. అయన వెంట వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశ్వం వాయిస్ న్యూస్ పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటలనుండి నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రామచంద్ర పురం మండ లంలో 33/11KV ఆర్ సి పి టౌన్ సబ్ స్టేషన్ లొ 11KV టౌన్ 2 ఫీడర్ మరియు టౌన్ వన్ ఫీడర్ మరమ్మత్తులనిమిత్తం విద్యుత్ నిలుపుదలచేయునని మెయిన్ రోడ్డు, రత్నంపేట, గుబ్బల వారిపేట,హౌసింగ్ బోర్డు, ముచ్చుమిల్లి, లలిత నగర్, కవలవరిసావరం ముచ్చిమిల్లి,ఆర్డిఓఆఫీస్, మద్యకొంపలు, గవర్నమెంట్ హాస్పటల్,మోడరన్ కాలేజ్,రామకృష్ణ సెంటర్, బ్రాడీపేట, మార్కెట్ సెంటర్,గాంధీ హాస్పిటల్, ముచ్చిమిల్లి రోడ్డు కమ్మవారిసావరం, కవల వారిసావరం, మధ్యనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడను, వినియోగదారులు సహకరించాలని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటిఇంజనీర్ కె విజయ్ నంద తెలియజేసారు.

కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా జే.నివాస్

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

కాకినాడ జిల్లా కలెక్టర్ గా జే.నివాస్ నియమితు లయ్యారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా విధులు నిర్వహి స్తున్నారు. ఇంతవరకు కాకినాడ జిల్లాక

తెలుగుదేశం,జనసేన,భాజపా ఉమ్మడి ప్రభుత్వంతో ప్రజలు కోరుకునే విధంగా మార్పులు తీసుకొస్తాము

కొత్తపేట మార్చి 28.విశ్వం వాయిస్ న్యూస్

అయిదేళ్ల జగన్ పాలనలో అన్ని వ్యవస్థలనూ నాశనం చేశారని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అనుసరించి నడిచే వ్యవస్థలను జగన్ మోహన్ రెడ్డి తన అధికార మదంతో ఇష్టానుసారంగా వ్యవస్థలను వాడుకున్నారని అన్నారు.వ్యవస్థలు సక్రమంగా లేకపోతే రాష్ట్రానికి,ప్రజలకు నష్టం వాటిల్లటమే కాకుండా ప్రజల్లో అభద్రతా భావం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే రాష్ట్ర ప్రజలంతా వ్యవస్థల మార్పు కోరుకుంటున్నారని తెలిపారు.వ్యవస్థలలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకే తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీలు కలిసాయని గుర్తుచేశారు.మూడు పార్టీలు కలిసింది రాష్ట్ర ప్రయోజనాల కోసమే తప్ప సొంత ప్రయోజనాల కోసం కాదని వివరించారు.రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యోగులకు మొదటి తరీఖున జీతాలు లేకుండా చేశారని,ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఉద్యోగులకు మొదటి తరీఖున జీతాలు ఇవ్వడమే కాకుండా,పెన్షనర్లకు మొదటి తేదీనే ఇంటికే పెన్షన్ అందెలా చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.తల్లికి వందనం కింద చదువుకునే బిడ్డలు ఎందరు ఉన్నా 15 వేలు ఇస్తామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని అన్నారు.ప్రతి రైతుకు ఏటా 20 వేలు ఇస్తామని అందిస్తామని తెలిపారు.రానున్న ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,భాజపా ఉమ్మడి ప్రభుత్వంతో ప్రజలు కోరుకునే విధంగా వ్యవస్థలలో సమూల మార్పులు తీసుకొస్తామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదల సత్తిబాబు, బండారు వెంకటసత్తిబాబు, మందపల్లి సోమశేకర్, పడాల అబ్బిరాజు, దంగేటి చంటి, పడాల వెంకటేశ్వరరావు, ఎలుగుబంటి వెంకటేశ్వరరావు, దూలం శ్రీనివాస్, దూలం వీరభద్రరావు,తూము శివ,ఎలుగుబంటి కార్తీక్,ఎలాక్కాయల ప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు.

సేవాకార్యక్రమాలను హెరీఫ్ తియాలజీ యూనివర్సిటీ వారు గుర్తింపు

కొత్తపేట నిడదవోలు మార్చి 28.విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా,నిడదవోలు మండలం, కానూరు గ్రామానికి చెందిన తాడి రాము అమ్మ ఆర్గనైజషన్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఎన్నెన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తాడి రాము మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా చేస్తున్న ఎన్నో సేవాకార్యక్రమాలను హెరీఫ్ తియాలజీ యూనివర్సిటీ వారు గుర్తించి గురువారం హైదరాబాద్ లో గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నట్టు ట్రస్టు నిర్వహకుడు తాడి రాము తెలిపారు ఈ సందర్భంగా రాము కి పలువురు అభినంధనలు తెలియజేశారు. అమ్మ ఆర్గనైజషన్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతినెల నిరుపేదలకు నిత్యావసర వస్తువులు అందజేయడం, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భోజనాలు ఏర్పాటు చేయడం అత్యవసరమైన పరిస్థితులలో రక్తధానాలు చేయడం, అనాధ దహన సంస్కారాలు చేయడం,వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాలు చేయడం, చేస్తున్నారు. ఇటీవల కాలంలో ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎన్నెన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

సీతానగరంలోవైసిపికి డిపాజిట్ రాదు : టిడిపి నాయకుడు మండ రాంబాబు

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయిన బత్తుల బలరామకృష్ణ 50,000 మెజార్టీతో పక్కా గెలుస్తారని టిడిపి నాయకులు మండ రాంబాబు అన్నారు .ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పరిపాలన సరిగా లేదని, సీతానగరం మండలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పార్టీ తరపు వారికి అనుకూలంగా పనులు చేసుకుంటున్నారని వాళ్లకు అనుకూలమైన వారికి స్థలాలు గాని కవులు కార్డులు గాని ఇస్తున్నారని అర్హత లేని వారికి ఇల్లు స్థలాలు ఇచ్చి అర్హులైన వారికి ప్రక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధి కన్నా నాయకుల సొంత అభివృద్ధి చూసుకుంటున్నారని తెలియజేశారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా ద్వారా వారే అభివృద్ధి పొందుతున్నారని ఈసారి ఎన్నికల్లో సీతానగరం మండలంలో డిపాజిట్లు కూడా రావని తెలియజేశారు. ప్రజలు మార్పు కోరుతున్నారని ఈ పరిపాలన మీద విసిగుచెంది అనేకమంది స్వచ్ఛందంగా వచ్చి బలరామకృష్ణకు మద్దతు తెలుపుతున్నారన్నారు . బత్తుల చేసిన మంచి కార్యాలు గుడులుగూపురాలు కట్టించడం లాంటి మంచిపనులు గెలవడానికి కారణం అవుతాయని టిడిపి జనసేన కలిసి ఆయన గెలిపించే దృఢ సంకల్పంతో ఉన్నామని రాంబాబు అన్నారు.

తాడికొన, గుడాల లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి విశ్వరూప్ :

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం మండలం తాడికోన, గుడాల గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలి అని ఓటర్లను అభ్యర్థిస్తున్న అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్. జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేయాలని పిలుపునిచ్చా రు. ప్రతి పేదవా డీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని రెండవ సారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే చేయాలని ఎమ్మెల్యే,ఎంపీ, రెండు ఓట్లు పెన్ గుర్తు ఓటు వేయ ల నీ, కో రుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, ఎంపీపీ శేషారావు, జెడ్పిటిసి కొనుకు గౌతమి, కొనుకు బాపూజీ, ఎంపీటీసీ, గుబ్బల రంగనాథ్, స్వామి, పులుసు గంటి రాజేశ్వరి, దా కారపూ చిరంజీవి,అధిక సంఖ్యలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

85 శాతం హామీలు జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చ లేదు

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

28.03.2024 ,గురువారం అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం, అమలాపురం మెట్ల రమణబాబు నివాసంలో స్థ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగు మహిళ మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి వి ఎన్ ఎస్ పూర్ణిమ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగింది. మధ్య నిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీపై మాట తప్పారని ,35 లక్షల మందిని అనారోగ్యం పాలు చేశారని, 30 వేల మంది ప్రాణాలు కోల్పోయి వారి భార్యల మాంగల్యాలు మంట కలిపినందుకు జగన్ పార్టీని ఓడించాలని,కరెంటు రేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి కరెంటు రేట్లు తొమ్మిది సార్లు పెంచి 64 వేల కోట్లు భారం మోపారిని ,స్టార్ట్ మీటర్లు ,మోటార్లకు మీటర్లు కొనుగోలులో 15 వేల కోట్లు దోచుకున్నారని,రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారని మెగాడిఎస్సీ అని దగా డిఎస్సి చేశాడని, పెట్టుబడుదారులను పలు ఇబ్బందులకు గురిచేసి పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరలిపోయేలా చేసి నిరుద్యోగత పెంచారని ,ఇసుక అక్రమ తరలింపు వ్యాపారంలో 50 వేల కోట్లు లూటీ చేశారని, పెట్రోలు, డీజిల్ ధరలు నియంత్రణ చేయకపోగా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ధరలు పెంచారని ,పన్నులు, చార్జీల రూపంలో ఒక్కో కుటుంబంపై ఎనిమిది లక్షల భారం మోపారని ,జగన్ పది ఇచ్చి 100 దోచుకుంటున్నాడని టిడ్కో ఇల్లు తాకట్టు పెట్టి పదివేల కోట్లు అప్పు తెచ్చాడని అగ్గిపెట్టి ఇంటి నిర్మాణం పేరుతో పేదలను అప్పుల పాలు చేశారని, చంద్రన్న 16 లక్షల మందికి ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ఇస్తే జగన్మోహన్ రెడ్డి దాన్ని తొమ్మిది లక్షల మందికి కుదించారని ,అంగన్వాడీలకు తెలంగాణ కంటే వెయ్యి ఎక్కువ ఇస్తామన్న హామీపై మాట తప్పారని ,రైతు భరోసా 13,500 రూ ఇస్తానని 7500 రూ కి కుదించారని ,సిపిఎస్ రద్దు పై మాట తప్పారని ఉద్యోగులకు సకాలంలో డిఏ ఇస్తానన్న హామీపై మాట తప్పారని కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రగిలి వచ్చానన్న హామీపై మాట తప్పారని ఇమాం మౌజం లకు నెలకు 15,000 రూఇస్తానన్న హామీపైమాట తప్పారని ,పాస్టర్లకు ఇల్లు కట్టిస్తామన్న హామీపై మాట తప్పారని అద్భుతమైన రోడ్లు వేస్తామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారని ఇలా చెప్పుకుంటూ పోతే 85 శాతం హామీలు నిలబెట్టు కోలేదని అందుకే జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని పూర్ణిమ అన్నారు. 100% చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని అసెంబ్లీ అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి ఆవేదన వ్యక్తం చేశారు లక్ష కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు. 14 ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు చెందిన 14 లక్షల ఎకరాల భూమిని కబ్జా చేశారు .600 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను వైకాపా మాఫియా హత్య చేసింది. ల్యాండ్ ,సాండ్ ,వైన్, మైన్, గంజాయి ,డ్రగ్స్ ,ఎర్రచందనం మాఫియాలో జగన్మోహన్ రెడ్డి దోపిడీ ఎనిమిది లక్షల కోట్లు ఇంత అవినీతి లో కూరుకుపోయిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని మహిళలందరూ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యనమదల లక్ష్మి, పేరూరు విజయలక్ష్మి ,పోతుల నాగలక్ష్మి, అప్పారి సుశీల, గుమ్మడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు పోలీస్ స్టేషన్లలో వార్షిక తనిఖీలు నిర్వహించిన ఏలూరు రేంజ్ ఐ.జి అశోక్ కుమార్

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్

ఈ వార్షిక తనిఖీ నిమిత్తం జిల్లాకి విచ్చేసిన ఏలూరు రేంజ్ ఐ.జీ జీవిజీ అశోక్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ మరియు ఇతర పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు.గురువారం ఉదయం ఏలూరు రేంజ్ ఐ.జి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని కొవ్వూరు టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.వార్షిక తనిఖీల లో పోలీస్ స్టేషన్లో నిర్వహించే పలు రికార్డులను పరిశీలించి, నమోదైన కేసులపై ఆరా తీసినారు.అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా ఐ.జి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు మరియు సిబ్బంది అన్ని విధాల సిద్ధంగా ఉండాలని, ఎన్నికలలో ఎటువంటి గొడవలు జరగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని, ప్రజాశాంతికి బంగము కలగకుండా, శాంతి భద్రతల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఎన్నికల సమయంలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి మరియు చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఐ.జి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ కూడా సర్వీస్ అంతా ఎటువంటి రిమార్క్ లేకుండా తమ ఉద్యోగాలు నిర్వర్తించాలని ఆశించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు.ఈ తనిఖీలో కొవ్వూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి కే. సిహెచ్. రామారావు, కొవ్వూరు టౌన్ ఇన్స్పెక్టర్ వి. జగదీశ్వర్ రావు , కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు,సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఐ.జి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి జిల్లా కలెక్టర్లతో ఆరు జిల్లాల ఎస్పీలు సమన్వయం చేసుకోవడం జరిగిందనీ అన్నారు. ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో వీఐపీలు, ప్రజా ప్రతినిధులు పర్యటించినప్పుడు సెక్యూరిటీ పరంగా బందోబస్తులు పకడ్బందీగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

వైఎస్సార్ సీపీకి ప్రజల్లో ఎనలేని ఆదరణ

- ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో అనేక మంది పార్టీలోకి చేరిక

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: రూరల్ మండలంలోని ఇంద్రపాలెంలో పలువురు టీడీపీ, జనసేనని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వైఎస్సార్ సీపీ నేత, కాకినాడ రూరల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీను అధ్వర్యంలో 500 మంది ఆ పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కేతా శ్రీనివాసరావు, కేతా గోవిందు, కేతా తులసీరామ్, కేతా శాంతిరాజు, కేతా విజయకుమార్, కేతా సాయి, కేతా తేజ, మేడిశెట్టి లక్ష్మి రాజశేఖర్, సవరపు నాగరాజు, ముప్పిడి సత్యనారాయణ, చిందాడ శేషారావు, చిందాడ ఏడుకొండలు, చిందాడ సుబ్రహమణ్యం, చిందాడ నానిబాబు, చిందాడ శంకర్, చిందాడ నాగేశ్వరరావు, పలివెల ప్రకాష్, మోర్త విజయ్, ముప్పిడి సుబ్బలక్ష్మి, చిందాడ విజయ దుర్గ, కడలి సుధాకర్ (బబ్బి), బుంగ సుగుణరాజు, కొత్తగల రాంబాబు ఆధ్వర్యంలో పెంకే రామలింగేశ్వరరావు(లింగ), సూరంపూడి మాధవ ఆధ్వర్యంలో జాయ్, మోహన్, హేమంత్, విజయ్, శ్రీను, సుదీర్, అల్తాఫ్, దుర్గాప్రసాద్, సాయినాథ్, హర్ష, జాన్, లోవరాజు, ప్రసాద్ తదితరులకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కన్నబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి రోజురోజుకూ ప్రజల్లో ఎనలేని ఆదరణ పెరుగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అత్యధిక మెజార్టీలో విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు ప్రజల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున వైఎస్సార్ సీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే కన్నబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజ సత్యనారాయణ బాబ్జి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, గ్రామకమిటీ అధ్యక్షులు పలివెల శ్రీను, వైస్సార్సీపీ యువనాయకులు గీసాల వీరబాబు, చోడపునీడి గోవిందరావు, బొంతు లీలాకృష్ణ, గుడాల సత్యానందం, మెండి శాంతి సుకుమార్, బీర రాబర్ట్ డానియెల్ (రాయ్), బాడిలంక సత్యనారాయణ రాజు, కట్టిమేను సూరిబాబు, గుత్తుల బాలకృష్ణ, దొమ్మేటి రామకృష్ణ, గెద్దాడ రమణ, జానిపాటి నాని, కొక్కిరి విజయ్, జ్యోతిబాబు, మారే విక్టర్, ముమ్మిడి శివ, శ్రీదేవి, వాసంశెట్టి అశోక్, కాకరపల్లి లోకేష్, మేడిశెట్టి రమేష్, విత్తనాల హరి, పంపన సోంబాబు, కందుల శ్రీను, చీమకుర్తి కిషోర్ కుమార్, పాలేపు శ్రీను, రెడ్డి గంగాధర్, కట్టా నాగశంకర్, ఆంబోతులా తారకరామారావు, పొన్నగంటి సీతామహాలక్ష్మి, గీసాల సర్వేశ్వరరావు, పాటి రామకృష్ణ, మానేపల్లి జ్యోతిప్రకాష్, కండిపిల్లి కుమారి, గీసాల శ్రీనివాసరావు (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో మరోమారు మోసం చేయడానికి తెరలేపిన బాబు- జక్కంపూడి

- పలు గ్రామాల్లో జక్కంపూడి పరామర్శ

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: సూపర్ సిక్స్ పథకాల పేరుతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు మరో మారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె పశ్చిమ గోనగూడెం గ్రామంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల పేరుతో మరో మారు ప్రజలను వంచించడానికి సిద్ధమయ్యారని, ఆయన మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలకు పార్టీలకు అతీతంగా అర్హతను ప్రామాణికంగా తీసుకొని గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పశ్చిమ గూడెంలో వైయస్సార్సీపి నాయకులు వెలిచేటి లక్ష్మి నరసింహస్వామితో పాటు వివిధ కారణాలతో బాధపడుతున్న పలువున్న పరామర్శించి, వారికి వెన్నుదన్నుగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తిరుమలశెట్టి సత్యనారాయణ, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి : డిఎల్‌డిఓ

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన సచివాలయం ఉద్యోగులు కు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అమలాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బడుగు వీరాస్వామి మాట్లాడుతూ మండలంలో అందరు సచివాలయం ఉద్యోగులు ఎన్నికల కోడ్ పాటిస్తూ బాధ్యత గా విధులు నిర్వహించాలని ఎన్నికల కోడ్ నియమాలు పై నోడల్ అధికారిగా ఉన్న ఎంపిడిఓ జారీ చేసే ఆదేశాలు అమలు చేయాలని ఆదేశించారు, ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఏప్రిల్ 3 న పింఛన్ల సొమ్ము బ్యాంకుల నుండి తీయడం గ్రామాల్లో పంపిణీలో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ ఎన్నికల కోడ్ కు లోబడి జరగాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, సచివాలయం సిబ్బంది మల్లాయమ్మ, మల్లీశ్వరి, అనూష, కోమల , లోవ రాజు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు ఆడడం వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారు

ఎంపీపీ నౌడు వెంకటరమణ..

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: పిల్లలు చదువుతోపాటు ఆటలు ఆడడం వలన ఆరోగ్యవంతులుగా అవుతారని ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలోని గురువారం సాయితేజా విద్యానికేతన్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా ఎంపీపీ వెంకటరమణ , ఎంఈఓ లు ఆర్ పి ఎల్ మూర్తి, వై సూర్యనారాయణ, మండల నాయకులు పడాల కృష్ణ కమలా రెడ్డి, యోగా గురువు ఫణి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు ఆటలు ఆడడం వలన ఆరోగ్యవంతులుగా తయారవుతారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుంది ఆకాంక్షించారు. ఫణికృష్ణ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం ఒక గంట ఏదైనా వ్యాయామం లేదా ఆటలు ఆడటం వలనే సాధ్యపడుతుందని తెలిపారు. కమలా రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలు బాగా ఆడితే భవిష్యత్తులో మంచి ప్రాధాన్యమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఎంఈఓ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరూ అన్ని రంగాలలో నిష్ణాతులుగా తయారు కావాలని తద్వారా మంచి భవిష్యత్తు పొందాలని తెలిపారు. ఎంఈఓ సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి చక్కటి స్పోర్ట్స్ ఫెస్ట్ ఏర్పాటు చేయుట వలన చిన్నారుల లోని ప్రతిభను గుర్తించి వారికి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. ఇంత చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ స్పోర్ట్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసిన సాయితేజా విద్యానికేతన్ యజమాన్యం వారిని అతిథులందరూ అభినందించారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైస్సార్సీపీ విజయానికి ప్రతి ఒక్కరు చేయాలి:తోట పృథ్వీరాజ్

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైస్సార్సీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. మండలం సోమేశ్వరం గ్రామం మెయిన్ రోడ్ లో గ్రామ సర్పంచ్ ఆరిఫ్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైస్సార్సీపీ పార్టీ కార్యాలయాన్ని గురువారం మండపేట నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైస్సార్సీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని, ప్రతీ ఒక్కరికి కూడా తమ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గరగ వెంకటేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు నల్లమిల్లి వీరెడ్డి,మాజీ ఎంపీటీసీ కోట వెంకటరావు, శెట్టిబలిజ యూత్ నాయకులు గూడాల సుబ్రహ్మణ్యం, నాగదేవర తాతాజీ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ, కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కాకినాడ రూరల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం కరప గ్రామ శివారు ప్రాంతమైన రామకంచిరాజు నగర్, సూర్యారావుపేటలలో గురువారం కూటమి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో జనసేన గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా నానాజీ, సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అయిదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని మరోసారి రెట్టింపు స్థాయిలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అవినీతి, అరాచక జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను తమ చేతుల్లోకి తీసుకుందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం భారీ ఎత్తున అప్పులు చేసిందన్నారు. మూడు పార్టీల జెండాలు వేరైనా అజెండా మాత్రం ఒకటేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఏపీలో రామరాజ్యం వస్తుందని తెలిపారు. ప్రతి ఓటరు విజ్ఞతతో ఆలోచించి జనసేన అభ్యర్థి పంతం నానాజీని ఆశీర్వదించి గ్లాస్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు టీడీపీ, జనసేన నాయకులు దేవు జమిందార్, చీపురుపల్లి జయేంద్రబాబు, వై సుకుమార్, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, కోటగిరి మహేంద్ర బాబు, పం

సినీ వాయిస్ CINEMA



చీరలోనే సింగారం..

రాశి ఖన్నా టాలీవుడ్ లో బ్యూటీ ఏంజిల్ ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఈ యంగ్ బ్యూటీ నటించింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశి యువతలో మంచి క్రేజ్ తెచ్చుకుంది. కానీ ఇటీవల రాశి ఖన్నాకి అంతగా కలసి రావడం లేదు. ఇప్పటి ట్రెండ్ కు తగ్గట్లుగా నటించడం.. అందంతో మెప్పించడంతో రాశి క్రేజ్ బాగా పెరిగింది. బెంగాల్ టైగర్, సుప్రీం, తొలిప్రేమ, ప్రతిరోజు పండగే లాంటి హిట్ మూవీస్ రాశి ఖన్నా ఖాతాలో ఉన్నాయి.

తాజాగా రాశి ఖన్నా అందమైన చీరలో మెరిసింది. గోల్డ్ కలర్ లో ఉన్న చీరలో రాశి ఖన్నా ఎంతో అందంగా ఫోజులు ఇచ్చింది. ఈ ఫోజుల్లో రాశి ఖన్నా కుందనపు బొమ్మలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. రాశి ఖన్నా అప్పుడప్పుడూ క్రేజీ చిత్రాల్లో నటిస్తూనే ఉంది. కానీ సూపర్ హిట్స్ దక్కడం లేదు. చివరగా రాశి ఖన్నాకి తెలుగులో థాంక్యూ, పక్కా కమర్షియల్ లాంటి పరాజయాలు ఎదురయ్యాయి.

రాశి ఖన్నా హెవీమ్లీగా, గ్లామర్ గా మెప్పించగల కొద్దిమంది నటీమణుల్లో ఒకరు. రెండు విధాలుగా కూడా ఆమె అనేక చిత్రాల్లో నటించింది. అలరిపిల్లగా, ఎమోషనల్ గా కూడా మెప్పించింది. రాశి ఖన్నా గ్లామర్ పరంగా తిరుగులేనప్పటికీ విజయాల పరంగా వెనుకంజలోనే ఉంది. రాశి ఖన్నా ప్రస్తుతం పలు తమిళ చిత్రాల్లో నటిస్తోంది. అయితే ఆమెకి ఒక్క తెలుగు చిత్రం కూడా చేతిలో లేదు.

శ్వేతాంబరి..

మెగా హీరో వరుణ్ తేజ్ తో కలిసి లోఫర్ సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు తెలుగు లో మొదటి సినిమాతో నిరాశ పరచడంతో ఆ తర్వాత ఆఫర్లు దక్కలేదు. ఆ సమయంలో బాలీవుడ్ లో ఈ అమ్మడు ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యింది. బాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా వరుస సినిమాల్లో నటిస్తోంది. అంతే కాకుండా తెలుగులో కూడా ఈ అమ్మడు ప్రభాస్ కి జోడీగా కల్కి సినిమాలో నటించింది. సౌత్ లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాల్లో నటించేందుకు ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్ లో అందాల పాల రాతి శిల్పం మాదిరిగా ఈ అమ్మడు కెమెరా కు ఫోజ్ ఇచ్చి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ దిశా పటానీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందం ను తెలుగు లో వరుస సినిమాల్లో ఎప్పుడు చూస్తామా అంటూ తెలుగు ప్రేక్షకులు మాట్లాడుకుంటూ ఉన్నారు. బాలీవుడ్ లో ఈ అమ్మడు ఇంతటి అందంతో మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అల్లు అర్జున్‌కు మరో అరుదైన గౌరవం..

తొలి సినిమా విడుదలైన రోజే

టాలీవుడ్ ప్రముఖ నటుడు అల్లు అర్జున్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్ఠాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం- దుబాయ్‌లో ఆయన మైనపు విగ్రహం కొలువుదీరింది. ఆ విగ్రహాన్ని స్వయంగా అర్జున్ గురువారం సాయంత్రం ఆవిష్కరించారు దానితో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ.. టుస్సాడ్స్‌లో విగ్రహం ఉండడం ప్రతి నటుడికీ మరుపురాని జ్ఞాపకమంటూ ఆనందం వ్యక్తం చేశారు. హీరోగా అర్జున్ నటించి తొలి చిత్రం 'గంగోత్రి' (2003) విడుదలైన రోజునే విగ్రహావిష్కరణ జరగడం విశేషం. తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. తనను ఆదరించిన ప్రేక్షకులు, ప్రేమ కురిపించే అభిమానులు, తన 21 ఏళ్ల జర్నీలో భాగమైన వారందరికీ బన్నీ కృతజ్ఞతలు తెలిపారు. తొలి ప్రయత్నంలోనే మెప్పించిన ఈ హీరో 'ఆర్య'తో విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు. 'బన్నీ', 'దేశముదురు', 'వేదం', 'జులాయి', 'ఇద్దరమ్మాయిలతో', 'రేసుగుర్రం', 'సన్నాఫ్ సత్యమూర్తి', 'సరైనోడు', 'అల వైకుంఠపురములో'.. ఇలా సినిమాసినిమాకు వైవిధ్యాన్ని ప్రదర్శించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2021లో వచ్చిన 'పుష్ప: ది రైజ్' (%ూబంష్ట్రజూఖ%)తో అంతర్జాతీయ స్థాయిలో మెరిశారు. ఇందులోని నటనకుగాను జాతీయ అవార్డు అందుకున్నారు. ఆ పురస్కారం దక్కించుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచారు. ఫిబ్రవరిలో జరిగిన బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతీయ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఈ ఆగస్టు 15న విడుదల కానుంది.

క్రీడా వాయిస్

విహరికి షోకాజ్ నోటీస్

ఆంధ్ర క్రికెటర్ హనుమ విహారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఎసిఎ) షోకాజ్ నోటీస్ పంపింది. అర్థాంతరంగా కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో పాటు భవిష్యత్‌లో ఆంధ్రాకు ఆడనని చెప్పడానికి కారణం ఏంటో చెప్పాలని ఆదేశించింది. 'గత నెలలో విహరి ఎందుకు అలాంటి కామెంట్స్ చేశాడో తెలుసుకోవాలి అనుకుంటున్నాం. ఇప్పటివరకూ అతడు మమ్మల్ని కాంటాక్ట్ కాలేదు. అతడు ఏమైనా చెప్పదలచుకునేందుకు ఇదొక మంచి అవకాశం. ఆంధ్రా క్రికెట్‌కు విహరి చేసిన సేవను మేము గుర్తిస్తున్నాం. అతడు దేశవాళీలో పలు స్థానాల్లో ఆడాడు' అని ఓ అధికారి తెలిపారు. దేశవాళీలో ఆంధ్రా క్రికెట్ జట్టు తరపున సంచలన ప్రదర్శన చేశాడు. కానీ, అనూహ్య పరిస్థితుల్లో కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అంతేకాదు భవిష్యత్‌లో ఆంధ్రా జట్టుకు ఆడనని వెల్లడించాడు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నన్ను ఎంతో వేధనకు గురి చేసింది. నా ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసింది. ఓ రాజకీయ నాయకుడి కుమారుడి కోసం నన్ను బలి చేశారు' అని విహరి తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. దాంతో, ఆంధ్రా క్రికెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. రంజీ ట్రోఫీ 2023-24 క్వార్టర్ ఫైనల్లో ఆంధ్రా జట్టు ఓడిపోయింది. మధ్యప్రదేశ్ చేతిలో 4 పరగుల తేడాతో పరాజయం పాలైంది. ఈమ్యాచ్ అనంతరం విహరి తాను ఆంధ్రా జట్టును వీడుతున్నట్టు పోస్ట్ పెట్టాడు. రాజకీయ బలమున్న పఅథ్వీ రాజ్‌కు వత్తాసు పలికి తనను కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని ఒత్తిడి తెచ్చారని ఆదేదనకు గురయ్యాడు. విహరి ఆంధ్రా తరపున 37 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అంతకంటే ముందు అతడు హైదరాబాద్‌కు ఒక సీజన్ మొత్తం ప్రాతినిధ్యం వహించాడు.

రియాన్ పరాగ్ కిర్రాక్ కొట్టుడు...

రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరు

ఐపీఎల్ లో నేడు రాజస్థాన్ రాయల్స్ ఐ ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్

20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు

45 బంతుల్లో 84 పరుగులు చేసిన రియాన్ పరాగ్

7 ఫోర్లు, 6 సిక్సర్లతో బీభత్సం

యువ ఆటగాడు రియాన్ పరాగ్ చెలరేగడంతో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరు చేసింది. ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు చేసింది. రాజస్థాన్ ఇన్నింగ్స్ లో రియాన్ పరాగ్ ఆటే హైలైట్. ఓ దశలో రాజస్థాన్ 150 పరుగులు చేయడమే గొప్ప అనుకుంటే, ఆఖర్లో రియాన్ పరాగ్ విజృంభణతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. ఆన్రిచ్ నోర్క్యా విసిరిన ఇన్నింగ్స్ చివరి ఓవర్లో పరాగ్ కొట్టుడు పతాకస్థాయికి చేరింది. ఆ ఓవర్లో పరాగ్ 3 ఫోర్లు, 2 సిక్సులు బాదడం విశేషం. దాంతో ఆ ఓవర్లో రాజస్థాన్ జట్టుకు ఏకంగా 25 పరుగులు లభించాయి. మొత్తమ్మీద 45 బంతులు ఎదుర్కొన్న పరాగ్ 7 ఫోర్లు, 6 సిక్సులతో 84 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక రవిచంద్రన్ అశ్విన్ కూడా తన బ్యాట్ ఝుళిపించాడు. అశ్విన్ 19 బంతుల్లో 3 సిక్సర్లతో 29 పరుగులు చేశాడు. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ 12 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులు సాధించాడు. హెట్మెయర్ 1 సిక్స్, 1 ఫోర్ కొట్టి 14 పరుగులతో అజేయంగా నిలిచాడు.

అంతకుముందు, ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (5), జోస్ బట్లర్ (11) విఫలమయ్యారు. కెప్టెన్ సంజు శాంసన్ (15) కూడా అదే బాటలో నడిచాడు. అయితే, రియాన్ పరాగ్ అదిరిపోయే పెర్ఫార్మెన్స్ తో ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చివేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 1, ముఖేశ్ కుమార్ 1, ఆన్రిచ్ నోర్క్యా 1, అక్షర్ పటేల్ 1, కుల్దీప్ యాదవ్ 1 వికెట్ తీశారు.

క్వార్టర్స్‌కు సింధు

స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

మాడ్రిడ్: స్పెయిన్ మాస్టర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి పివి సింధు ప్రవేశించింది. గురువారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో సింధు వరుససెట్లలో చైనీస్ తైపీ షట్లర్ హంగ్ఢియ్యుసన్‌ను చిత్తుచేసింది. కేవలం 36నిమిషాల్లో ముగిసిన ఈ పోటీల్లో సింధు 21-14, 21-13తో తైపీ ప్లేయర్‌ను ఓడించింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సింధు 12వ స్థానంలో ఉండగా.. హంగ్-యు-సన్ ర్యాంక్ 63. తొలి గేమ్‌లో తొలుత 30పాయింట్లతో ఆధిక్యతలో నిలిచిన సింధు క్రమంలో 7-6పాయింట్లతో నిలిచింది. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన సింధు క్వార్టర్‌ఫైనల్లో థారులాండ్‌కు చెందిన ఆరోసీడ్ సుపానిడా కాటెథాంగ్ లేదా జపాన్‌కు చెందిన నట్సుకి నిడైర్‌తో తలపడనుంది. ఆ తర్వాత 18-12పాయింట్లతో ఆధిక్యతలో నిలిచి ఆ గేమ్‌ను చేజిక్కించుకొంది. సింధు చివరిసారిగా 2022లో సింగపూర్ ఓపెన్ సూపర్500 టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఇక పురుషుల డబుల్స్‌లో 8వ సీడ్ అర్జున్‌ధ్రువ్ కపిల జోడీ క్వార్టర్స్‌కు చేరారు. వీరు 21-17, 21-19తో స్కాట్లాండ్ జంటను చిత్తుచేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com